నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం । 25 । నవంబర్ । 2024 । పేజీలు : 19





మొక్కలే ప్రాణకోటికి
## జీవనాధారం
**పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,**
**స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

తాడ్వాయి నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య తాడ్వాయి మండల కేంద్రంలో ఆదివారం163 జాతీయ రహదారి డివైడర్ మధ్యలో బ్యూటిఫికేషన్ మొక్కలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి మొక్కను నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిగతా 2లో..




బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకే
# కులగణన సర్వే

వరంగల్ టౌన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య, బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే ను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అటవీ, పర్యావరణ , దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్ లోని చిల్డ్రన్స్ పార్క్‌లో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మిగతా 2లో..

గౌడ కులస్తుల సంక్షేమం కోసం నిబద్ధతలో పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బీసీ ల సమస్యల పరిష్కారం దిశగా బీసీల ఐక్య వేదిక నిర్మాణానికి కృషి చేస్తాం

మంత్రి కొండా సురేఖ

నేడు మహబూబాబాద్ కు
## కేటీఆర్ రాక

2 లో



నర్సంపేట కోర్టులో ఈ సేవ కేంద్రం వర్చువల్ గా ప్రారంభం

8 లో

హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి





2 లో

నీటి సమస్య ఒకచోట...
## బోరు మరోచోట...

నగరంపల్లి లో ఎమ్మెల్యే నిధుల దుర్వినియోగం

సమాచారం లేదన్న అధికారులు..

నీటి సమస్య తీర్చాలని ఎస్టీ కాలనీవాసుల వేడుకోలు

అధికారుల తీరుపై ఆగ్రహం

నిరుపేద బాలుడి వైద్యం కోసం ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

ఆపన్న హస్తం కోసం తల్లి వేడుకోలు

2 లో



### మొక్కలే ప్రాణకోటికి

# జీవనాధారం

### పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ : మంత్రి సీతక్క



మొదటి పేజీ తరువాయి..

మొక్కలు నేటి ప్రపంచానికి ఎంతో దోహదప డతాయని వాయు కాలుష్యాన్ని తగ్గ తగ్గించడానికి ఎంతగానో ఉపయోగప డతాయని మొక్కలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజ్,ఎం పి డి ఓ సుమన వాని,ఎం పి ఓ శ్రీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్,మాజీ సర్పంచ్ ఇరువ సునీల్ దొర, రేగ కళ్యాణి, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్,ప్రజ ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహబూబాబాద్ కు కేటీఆర్ రాక

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం మహబూబాబాద్ పట్టణానికి రానున్నారు. బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఉదయం 10:30 గంటలకు మహాధర్నా జరగనుంది. ఈ ధర్నాలో కేటీఆర్ పాల్గొననున్నారు. రాష్ట్రంలో గిరిజనులు, దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ నెల 21 ధర్నా కు పోలీసులు అనుమతి ఇవ్వక పోవడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హైకోర్టు ను ఆశ్రయించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ షెడ్యూల్ ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ కు బయలుదేరుతారు.కొత్తగూడెం (పోచంపల్లి గీ రోడ్),చౌటుప్పల్, చిట్యాల,నార్కట్ పల్లి, అర్వపల్లి మరిపెడ మీదుగా మహబూబాబాద్ పట్టణానికి చేరుకుంటారు.ఉదయం 10:30 గంటలకు మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం వద్ద మానుకోట మహాధర్నాలో పాల్గొంటారు.ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

### నిరుపేద బాలుడి వైద్యం కోసం

## ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

### ఆపన్న హస్తం కోసం తల్లి వేడుకోలు



చిట్యాల, నవంబర్ 24 మేజర్ న్యూస్: చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖం తో ఉండి కూలి నాలి చేసుకునే సమయానికి కుమారుడు చిన్న వయసులోనే అంతుచిక్కని వ్యాధి సోకి ప్రాణాపాయ స్థితి లో ఉన్నాడు. మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీ కి చెందిన సరిగొమ్ముల సంధ్య కుమారుడు వీరేంద్ర తల, వెన్నె ముక, కడుపు లో క్యాన్సర్ గడ్డలతో తీవ్ర అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడు. అతని ఆపరేషన్ నిమిత్తం సుమారు 14 లక్షల వరకు ఖర్చు అవుతాయని వైద్యులు తెలిపినట్లు బాధితుడి తల్లి సంధ్య తెలిపారు.అంత ఖర్చు భరించలేని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించాలని, వీరేంద్ర ను కాపాడాలని కోరారు. తన చిన్న తనంలోనే తండ్రి మరణం అతనికి ఒక అక్క ఒక చెల్లె ఉన్నారు. వీరేంద్ర వైద్య ఖర్చుల కోసం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు ఫోన్ పే నెంబర్ 9014301709 సంప్రదించాలని వీరేంద్ర కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

### బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకే

# కులగణన సర్వే

వరంగల్ టౌన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య, బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే ను ప్రతి ష్టాత్మకంగా చేపట్టిందని అటవీ, పర్యావరణ , దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్ లోని చిల్డ్రన్స్ పార్క్ లో గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన మంత్రి సురేఖ కి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి కొండా సురేఖ ను నిర్వాహకులు సన్మానించి జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బీసీలు, గౌడ కులస్తుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని చెప్పారు. వరంగల్ లో సర్వాయి పాపన్న విగ్రహం, బత్తిని మొగిలయ్య విగ్రహం ప్రతిష్టించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జనగామ జిల్లా ఖిలా షాపూర్ లోని ఖిలా షాపూర్ కోటను సంరక్షించేందుకు చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. బీసీల సమస్యల పరిష్కారం దిశగా బీసీ ల ఐక్య వేదిక నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



కార్యక్రమంలో గోపా సభ్యులు పాల్గొన్నారు.






# నీటి సమస్య ఒకచోట... బోరు మరోచోట

### నగరంపల్లి లో ఎమ్మెల్యే నిధుల దుర్వినియోగం

### సమాచారం లేదన్న అధికారులు

### నీటి సమస్య తీర్చాలని ఎస్టీ కాలనీవాసుల వేడుకోలు

### అధికారుల తీరుపై ఆగ్రహం

గణపురం (రూరల్) నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: తాగునీటి సమస్య ఒక చోట ఉంటే అవసరం లేని మరోచోట బోర్ వేశారు. అధికారులను ఎవరిని అడిగినా మాకు సమాచారం లేదని దాటవేత ధోరణి ప్రదర్శించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని నగరంపల్లి గ్రామంలో నాయకపోడు ఎస్టీ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఈ సమస్యపై పలుమార్లు ఎమ్మెల్యే గండ్ర





సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ఎమ్మెల్యే నిధుల నుండి బోరుబావిని మంజూరు చేశారు. వారం రోజుల క్రితం నాయకపోడు కాలనీలో కాకుండా అవసరం లేని చోట బోరు వేయించడంతో కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రస్తుతం మిషన్ భగీరథ పైప్ లైన్ పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో ఎస్టీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ కొందరు స్థానికుల ప్రమేయంతో అవసరం లేని చోట బోర్ వేయడంతో సర్వత్ర నిరసన వ్యక్తమవుతుంది. నీటి సమస్య లేని చోట బోరు వేసి ఎమ్మెల్యే నిధులను దుర్వినియోగం చేశారని నాయకపోడు కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ కాలనీలో బోరు వేయించాలని డిమాండ్ చేస్తున్నారు.



## సర్వేలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, నవంబర్ 24 మేజర్ న్యూస్: మంజూరునగర్లో నివాసముంటున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కుటుంబ సభ్యుల వివరాలు ఆదివారం నమోదు చేశారు.సర్వే ప్రక్రియలో భాగంగా, ఎన్యూమరేటర్ ఆలూరి రమేష్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సర్వేలో తమ కుటుంబ సమగ్ర సమాచారం అందించి సర్వే నిర్వహణకు సహకరించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో సర్వే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని ఆయన పేర్కొన్నారు.సర్వేలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.

## ప్రజా పక్షం మాట్లాడే వారు లేరు




నర్సంపేట, నవంబర్ 24,సూర్య మేజర్ న్యూస్:వివిధ కులాలకు సంబంధించిన రిజర్వేషన్లు న్యాయ బద్ధంగా చేపట్టి అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్ అన్నారు.మానవ హక్కుల వేదిక 10వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ప్రజా పక్షం మాట్లాడే వారు లేకుండా పోయారని వక్తలు అన్నారు.ప్రజల తరుపున ఎవరు మాట్లాడినా కేసుల సాకు చూపించి అధికార పార్టీలో చేర్చుకుంటున్నారని అన్నారు.ప్రాంత కీలకమైన సమస్య రంగాయ చెరువును రిజర్వాయర్ గా మార్చే ప్రక్రియను ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారని కావున రద్దు పరచాలని అన్నారు.రాష్ట్రంలో నియంతృత్వ పోకడలు నడుస్తున్నాయని ఉదాహరణ గా ప్రైవేటు సంస్థలకు ప్రజల భూములు లాక్కొని కట్టబెట్టడం,అవసరం లేకపోయినా ప్రాజెక్టులు నిర్మించడం అన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,రాజు, హరికృష్ణ, దిలీప్ ,పద్మజ, శ్రీనివాసు,వెంకట నారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క**

**-డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్24,మేజర్ న్యూస్ (సూర్య): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవా లని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగాక్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

# 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### తహసిల్దార్ సత్యనారాయణ

శాయంపేట,నవంబర్ 24, (సూర్య న్యూస్) : 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తాసిల్దార్ కల్వల సత్యనారాయణ తెలిపారు. స్పెషల్ క్యాంపింగ్ డే సందర్భంగా ఆదివారం ఆయన బిఎల్ వో ల సమావేశంలో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు పొందేందుకు 01 జనవరి 2025 ఆఖరి తేదీ అని ప్రతి ఒక్కరూ ఫారం 6 ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. చనిపోయిన వారికి ఫాం 7,ఏవైనామార్పులు చెర్పులు ఉన్నట్లయితే ఫాం 8 ద్వారా చేసుకోవాలన్నారు. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ వో లు, వారి పైన సూపర్వైజర్ లను పెట్టడం జరిగిందన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ సత్యనారాయణ ఆర్ ఐ, ఆర్ ఐ రమేష్, సీనియర్ అసిస్టెంట్ ఆచ్చ రావు, జూనియర్ అసిస్టెంట్ శైలజ, తులసి మోహన్, రాజు, సత్యనారాయణ, మండల బి ఎల్ వో లతో కలిసి పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షించారు.



# జల్లి జామె మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి సహకారం



చెన్నారావుపేట నవంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి గ్రామంలో జామె మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రూ.6 లక్షల నిధులను కేటాయించారు. చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, ముస్లీం సోదరులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ముస్లిమ్ సోదరుల విజ్ఞప్తి మేరకు జల్లి గ్రామంలో ఉన్న మజీద్ ప్రహరీ గోడ నిర్మాణానికి సిడిఎఫ్ నుండి రూ. 6 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, ఉపాధ్యక్షులు యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి అంకూస్, కోశాధికారి యాకూబ్ పాషా, సహాయ కార్యదర్శి యాకూబ్, సభ్యులు ఇస్మాయిల్, నసీరోద్దిన్, సాహబ్ అలీ, రఫీ, విజేందర్, అంబాల రంజిత్, ఇరుకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

చెన్నారావుపేట నవంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): సీనియర్ సిటిజన్స్ (వృద్ధుల సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం ప్రాంగణంలో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానోత్సవం చేశారు. అనంతరం వృద్ధులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, గౌరవాధ్యక్షులు వరంగంటి మల్లయ్య, కోశాధికారి వరంగంటి కుమారస్వామి, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి, మాజీ జడ్పిటీసి జున్నుతుల రాంరెడ్డి, తాళ్లపెల్లి నరసయ్య, సిద్ధ కుమారస్వామి, మేకల నరసయ్య, తాళ్లపెల్లి కొమ్మాలు, తిరుపతి రెడ్డి, గట్ల కృష్ణయ్య, అడుప సత్తయ్య, తోట ఆనందం, జర్నలిస్టులు మహమ్మద్ అబ్దుల్ వహీద్, బోనగాల రమేష్, ఆకుల అశోక్, కాసుల రామ్మోహన్ చారి, పాలడుగుల దేవరాజు, ముత్యం రాజు, కుండె కరుణాకర్, అల్వాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### మావోయిస్టుల నేపథ్యంలో

## ముమ్మరంగా వాహన తనిఖీలు

### మావోయిస్టునేపథ్యంలో ఎస్ఐ తిరుపతి రావు



వెంకటాపురం నూగూరు నవంబర్ 24 సూర్య మేజర్ న్యూస్ : మావోయిస్టులు నేపథ్యంలో ఇటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగాములుగు-భద్రాద్రి జిల్లా సరిహద్దు ప్రాంతమైన వెంకటాపురం మండలం పరిధిలో ఏదిరా గ్రామ సమీపంలోవాహన తనిఖీలు చేపట్టడం జరిగిందని ఎస్సై తిరుపతిరావు అన్నారు వాహనాలు తనిఖీల్లో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా ధృవీకరనపత్రాలు, లైసెన్సు లు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనుమానత వ్యక్తులను ప్రశ్నిస్తూ ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు తదితర గ్రామస్తులతో ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానిత అపరిచిత ఎవరైనా వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందివ్వాలని వారికి తెలియజేశారు అలాగే ఎవరు కూడా మావోయిస్టు కార్యక్రమాలకు సహకరించవద్దని ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సివిల్ మరియు ఆలు బాకా సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# పద్మశాలీలు అంతా ఐక్యంగా కొనసాగాలి

### పద్మశాలి ఆడబిడ్డగా అందరి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటా

### ఒకరి కోసం అందరూ..అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొందుతాయి

### అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ టౌన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య, విభజనలు లేకుండా పద్మశాలీలు అంతా ఐక్యంగా కొనసాగాలని, ఒకరి కోసం అందరూ... అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ , ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆదివారం వరంగల్ ఖిలా వరంగల్ లోని చింతల్ గ్రౌండ్ లో





జరిగిన పద్మశాలి కార్తీక వన భోజన మహోత్సవానికి మంత్రి కొండా సురేఖ హాజరైనారు.. మంత్రి కొండా సురేఖ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమ నిర్వాహకులు , ప్రజలు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖ ను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పూర్వీ కులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆ చారాలను సంప్రదాయాలను ఏర్పరిచారని, సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు. విభజనలు లేకుండా పద్మశాలీలు అంతా ఐక్యంగా కొనసాగాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు. గతంలో తాను పద్మశాలీల హక్కుల సాధనకు, పద్మశాలి సంఘాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనకు పోరాటం చేశానని ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. పద్మశాలి అడ బిడ్డగా అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకుం టానని మంత్రి కొండా సురేఖ హామి ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నేతలు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు

### డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 24 (మేజర్ న్యూస్): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకున్నదని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కలెక్టరేట్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి, వారికి ఫోన్ చేసి అందుబాటులో ఉండమని కోరి, సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించినట్లు, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97 వేల 552 ఇండ్లను సర్వే కోసం గుర్తించామని, నవంబర్ 23 నాటికి మొత్తం 97వేల 552 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 శాతం సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ చేసేందుకు అవసరమైన ఆపరేటర్లను గుర్తించామని, పక్కాగా డేటా ఎంట్రీ నమోదు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి**

**ఆహారం ముఖ్య భూమిక**

**చదువుతోనే సమాజంలో గౌరవం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జిల్లా స్థాయి వంటల పోటీలలో విజేతలకు**

**బహుమతులు అందజేసిన కలెక్టర్**

గీసుగొండ నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకునే ఆహారం ముఖ్య భూమిక పోషిస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.పీఎం పోషన్ అభియాన్ లో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆద్వర్యంలో జిల్లా స్థాయిలో మధ్యాహ్న భోజన వంటవారికి 'వంటల పోటీలు' ఆదివారం గీసుగొండ మండలంలోని వంచనగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో పౌష్టిక





ఆహారం అందించేందుకు వంటవారు సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటచేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు సరైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వంచనగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంటగదిని, వంట సరుకులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదే విదంగా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటె సంకోచించకుండా పై అధికారులకు తెలియ చేయాలన్నారు.జిల్లాలోని 13 మండలాల నుండి విచ్చేసిన వంటవారు వండిన వంటలను రుచి చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు.రుచికరంగా వంట చేసిన వారిలో మొదటి బహుమతి ఖానాపూర్ మండలానికి చెందిన సుశీలకు, రెండవ బహుమతి గీసుగొండ మండలానికి చెందిన రేణుకకు,మూడవ బహుమతి నల్లబెల్లి మండలానికి చెందిన స్వప్నకు




లభించింది.న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ న్యూట్రిషనిస్ట్ ౖటి. శ్రీలత, ప్రధానోపాధ్యాయులు నర్సింహా చార్యులు వ్యవహరించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్ అధ్యక్షత వహించగా,ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్, డిసిఈబి సెక్రటరీ కృష్ణమూర్తి, స్థానికి స్పెషల్ ఆఫీసర్ హిమబిందు, నిరంజన్ రెడ్డి వివిధ మండలాల నుండి మండల విద్యాదికారులు పాల్గొనున్నారు.అనంతరం వంచనగిరి కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని, సంగెమ్ లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని, కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. వసతి గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు పరిశుభ్రతను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.చదువుతోనే సమాజంలో గౌరవమని అన్నారు.ఆయా వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలోని ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశించారు. ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదిటరులు పాల్గొన్నారు.

---

## ఈ కోర్టును ఈ సేవ కేంద్రం ప్రారంభించిన పరకాల జడ్జి శాలిని లింగం



పరకాల రూరల్ నవంబర్ 24 మేజర్ న్యూస్: పరకాల కోర్టులోని తాలూకా కోర్టులో ఈ కోర్టును ఈ సేవ కేంద్రాన్ని పరకాల సివిల్ కోర్టు జడ్జి శాలిని లింగం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అన్ని రకాల న్యాయ సేవలు అందించడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా అన్ని తాలూకా కేంద్రాల కోర్టులలో ఈ కోర్టుసు ఈ సేవ కేంద్రాలను సుప్రీంకోర్టు జడ్జి పామిడి ఘట్టం నరసింహ ఉదయం 10 గంటలకు ప్రారంభించడం జరిగిందని దానిలో భాగంగా పరకాల లో కూడా ఈ రోజు ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల జడ్జి శాలిని లింగం .రెండవ తరగతి మెజిస్ట్రేట్ కొప్పుల శంకర్ .పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ .సిఐ క్రాంతి కుమార్. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్. సీనియర్ న్యాయవాదులు ఒంటేరు రాజమౌళి. మరియు న్యాయవాదులు ఎస్సులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,**

**ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో**

**కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉపముఖ్యమంత్రి**

వరంగల్ టౌన్, నవంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆర్థిక , ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్లు తో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జార్ఖండ్ రాజధాని నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఆయా పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారొాచిందని తెలిపారు. అందుకు సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని తెలిపారు.




వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే లో సేకరించిన సమాచారాన్ని ఎన్యుమారెటర్లు స్వయంగా డేటా ఎంట్రీ ఆపరెటర్ల వద్ద ఉండి స్వయంగా ఎంట్రీ చేయించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయించాలని ఏదైనా తేడా వచ్చినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో స్టిక్కరింగ్ వేసి సర్వేకు వచ్చిన సమయంలో ఏదేని కారణాలచే ఇంటి సర్వేకు రాలేదు అని భావించిన వారు ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీని సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష లో సీపీఓ గోవింద రాజన్,జడ్పీ సీఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహసిల్దార్ సత్యనారాయణ



శాయంపేట, నవంబర్ 24,( సూర్య న్యూస్): మండలంలోని జోగంపల్లి, మైలారం గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం తహసిల్దార్ కల్వల సత్యనారాయణ సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూర్పాల పట్టిన ధాన్యాన్ని తీసుకోవాలని 17 శాతం తేమ వచ్చేంతవరకు ధాన్యాన్ని ఆరబెట్టాలన్నారు పిల్లలతో. మిల్లర్లతో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలిపారు. ధాన్యాన్ని తరలించడంలో ట్రాన్స్పోర్ట్ వాళ్ల లారీలు పంపించకుండా ఇబ్బందులకు గురి చేస్తే తనకు ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల యజమానులకు లారీ యజమాని నెంబరు 939 393 4385 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

## మృతుల కుటుంబాలకు బాల్య మిత్రుల చేయూత



రాయపర్తి, నవంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య)మండల కేంద్రంలోని రజక కాలనీకి చెందిన మచ్చ సైదులు, అతని తల్లి మచ్చ అండాలు ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మచ్చ సైదులు క్లాస్మేట్స్ (బాల్యమిత్రులు) రాయపర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న స్నేహితులంతా కలిసి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా తలా కొంత జమ చేసుకున్న నగదుతో 100 కేజీల బియ్యం అందజేసి చేయూతనందించారు. మృతుడి తండ్రి మచ్చ కొమురయ్యకు మనోధైర్యం కల్పించారు.మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో సైదులు క్లాస్మేట్స్ మచ్చ రాజు, కుంట ప్రభాకర్, చిన్నాల రాజు, బండారి హరిశంకర్, పొడిశెట్టి సరిత సుధాకర్, మహమ్మద్ రఫీ, ఎర్ర లింగయ్య, మచ్చ శివరాజు, మల్యాల కృష్ణ, గూడ రాజు, మచ్చ రమేష్, దోకురు సోమేందర్, మహమ్మద్ అఫ్సర్ పాషా, సోడెపు శ్రీనివాస్, వేముల రమేష్, మహమ్మద్ సర్వర్, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులున్నారు.

# స్వామి వివేకానందుడి విగ్రహాన్ని పరిశీలించిన విశ్వహిందూ పరిషత్




### పూలమాల వేసి నివాళులర్పించిన వీహెచ్ పీ నేతలు

### విగ్రహానికి ఎలాంటి ఆటంకాలు కలిగించొద్దని డిమాండ్

చెన్నారావుపేట నవంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్ లో ఉన్న స్వామి వివేకానందుడి విగ్రహాన్ని విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు చొల్లేటి జగదీశ్వర్, కార్యదర్శి వేల్పుల శ్రీధర్, సహ కార్యదర్శి ముసుకు రాజేందర్ లు ఆదివారం పరిశీలించారు. వివేకానందుడి విగ్రహ ప్రాంగణ పరిసరాలను వీహెచ్ పీ నేతలు శుభ్రం చేశారు. విగ్రహాన్ని కడిగి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానందుడి విగ్రహాన్ని తొలగించాలని చెన్నారావుపేటలోని పార్వతీ పరమేశ్వర రైస్ మిల్ యజమాని కొమురవెల్లి సాత్విక్ గుప్తా చేస్తున్న ప్రయత్నాల పై విశ్వహిందూ పరిషత్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానందుడి విగ్రహం చెన్నారావుపేటలో నెలకొల్పటం గర్వ కారణమని అన్నారు. నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారి పై రాకపోకలకు అంతరాయం కలగకుండా, ఆర్టీసీ బస్టాండు పక్కన ఉన్న వివేకానందుని విగ్రహాన్ని తొలగించాలనే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ఎవరైనా దుష్టశక్తులు విగ్రహాన్ని ముట్టుకునే ప్రయత్నం చేస్తే విశ్వహిందూ పరిషత్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వివేకానందుడి విగ్రహాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత చెన్నారావుపేట ప్రజల పై ఉందని



మల్యాల రవి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు వరంగంటి సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ననుమాస కర్ణాకర్, కార్యదర్శులు దొంతి సంతోష్, తాళ్లపల్లి రమేష్, ముఖ్య సలహాదారులు ఈగ సత్యనారాయణ, హంస సాంబయ్య, గొడిశాల మల్లయ్య, కాలె రాములు, వనపర్తి మల్లయ్య, మండ రంజిత్, కొత్త ఉపేందర్, సిద్ధ ఉపేందర్, దొనికల వీర భాస్కర్, నాంపల్లి రాజు, తాడిపత్రి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పల్లె పల్లెకు చేరిన అభివృద్ధి సంక్షేమ పథకాలు

## తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్

చెన్నారావుపేట నవంబర్ 24 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట, భోజేర్వు గ్రామాలకు తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళాయాత్ర ఆదివారం చేరుకోవడం జరిగింది. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ తెలిపారు.సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజపాలన కళాయాత్ర గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ ప్రజా పాలనలో పల్లె పల్లెకు గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరాయని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులు పంట పెట్టుబడికి తీసుకున్న రైతుల రుణాలు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేసిందని, రైతును రాజును చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తూ రైతులకు అండ దండగా ఉంటుందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు తీసుకొచ్చి రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందేటువంటి యాంత్రికరణ పద్ధతులు తీసుకొచ్చిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా చేయటం కోసం కోటి మంది మహిళలను సెలెక్ట్ చేసి స్వయంకృషితో ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తూ కుటీర పరిశ్రమలు నిర్వహించి మహిళా సంఘాలకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందని అన్నారు. పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించి, గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచి పేదవారికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దిందని అన్నారు. దూర ప్రయాణాలు చేసే మహిళ లోకానికి అందరిని కూడా బస్ చార్జీల భారం ఉండకూడదని ఫ్రీ బస్సు ప్రయాణం మహిళలు చేసే విధంగా మహాలక్ష్మి పథకాన్ని




తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వం అందించే ఇంత మంచి సంక్షేమ పథకాలను ప్రజలంతా కూడా ఆదరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు యోచన, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, బరిగల రవీందర్, తాళ్ల పెల్లి అశోక్, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి ఇల్లు దగ్ధం



వెంకటాపురంనూగూరు నవంబరు 24 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని వి ఆర్ కె పురం చొక్కాల గ్రామంలో ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో రవితేజ రాంబాబులకు చెందిన ఇల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలిపోయింది. అందరూ కూలికి వెళ్లి సమయంలో అకస్మాత్తుగా ఇంటిలోంచి మంటలు ఎగసి పడటంతో చూసిన చుట్టుపక్కల వారు అందుబాటులో ఉన్న మోటార్లతో మంటలను అదుపులోకి తెచ్చి చుట్టుపక్కల ఇండ్లకు పాకకుండా జాగ్రత్త పడ్డారు. బాధితులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో దాచి ఉంచిన ధాన్యం, సామాన్లు, నగదు కాలిపోగా సుమారు రెండు లక్షల పైచిలుకు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరుతున్నారు మంటలను ఆర్పారు. చుట్టుపక్కల ఇళ్లకు మంటలు పాకకుండా స్థానికులు అదుపు చేయగలిగారు





# ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ అందివ్వాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన హామీలను నెరవేర్చాలి

## టియుఏఫ్ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అడ్వకేట్

గీసుగొండ నవంబర్ 24 న్3జర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ అన్నారు.ఆదివారం గీసుగొండ మండలకేంద్రంలో అంబే ద్కర్ సెంటర్ వద్ద మండల అధ్యక్షుడు ఆడేపు రమేష్ అధ్యక్షతన చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఈనెల 27-28 తేదీలలో కరీంనగర్ నుండి వేములవాడ పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు.కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ హాజరై పోస్టర్ ఆవిష్కరించారు .అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రజినీకాంత్ మాట్లా డుతూ 27,28 వ తేదీల్లో జరిగే పాదయాత్రకు తెలంగాణ మలిదశ ఉద్యమకా రులందరూ తప్పక హాజరు కావాలని కోరారు. జార్కండ్ తరహాలో ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని,ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండదండగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, కేయూ




విద్యార్థి ఉద్యమ నాయకులు యార బాలకృష్ణ,జున్న రాజు యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు జున్న రాజమల్లు, జిల్లా మైనార్టీ కొకన్వీనర్ ఖాజా మైనోద్దీన్,జిల్లా కవులు కళాకా రుల కన్వీనర్ లింగన్న, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, సురేందర్ తడిగేలా వెంకటేశ్వర్లు,తాబేటీ సదానందం,డొల్లే స్వామి , రామారావు,శ్రీకాంత్,ప్రమోద్,ప్రభాకర్,రాజు ,శ్రీను ,రవీందర్, నుటనప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

గీసుగొండ నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): 16వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ (గరీబ్ నగర్)లో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూపాకి సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని,చైతన్య నర్సింగ్ హోమ్ మంచి కార్యక్రమం నిర్వహించిందని అన్నారు.పేద ప్రజలకు నెలకు ఒక్క ప్రాతంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.హాస్పిటల్ కి వెళ్తే సరిగా పట్టించుకోని పరిస్థిల్లోనూ ప్రజల వద్దకు వచ్చి సేవ చేయడం గొప్ప విషయమన్నారు.ఇందిరా నగర్ కు వచ్చి సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ లు చేసే ఉచిత సేవలు శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారంతో డివిజన్లో మరోసారి పెద్ద ఎత్తున ఏర్పటు చేసే విధంగా సహకరిస్తామని అన్నారు.కార్యక్రమంలో డా.శోభారాణి, డా.సౌజన్య,డా.భాస్కర్ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు అందచేశారు. కార్యక్రమంలో ఇందిరానగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దాసారపు సారన్న, గొట్టిముక్కుల పరిపూర్ణ చారి,అఫ్రీన్ జానీ,



మహిళా నాయకురాలు పోతునూరి మౌనిక, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షు లు జన్ను రాజు,వల్లేపు సుధాకర్,పిట్టల అనిల్ ,గుర్రం వెంకటేశ్వర్లు,గొర్రె కరుణాకర్ ,శివరాత్రి ,పెద్ద వెంకన్న,శివరాత్రి చిన్న వెంకన్న ,చక్క రమేష్,మార్త రాజశేఖర్, చింత రమేష్ ,గడ్డి కొప్పుల ఆంజనేయులు,బిర్రు ప్రసాద్,పోలేపాక అమర్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి,నవంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య)మండలంలోని పెరికెడ్ గ్రామానికి చెందిన దురిశెట్టి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ పరామర్శించి 50 కేజీల బియ్యం అంద జేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షు రాలు ఉగ మునిత, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు, బండి కుమార్,ఎడ్ల పెల్లి నరేందర్ రావు,దురిశెట్టి రమేష్,షాపురం సాయిలు, ఎండి రఫీ దురిశెట్టి రజినీకాంత్, ఎండి రహీం సల్ల కొమురయ్య, పాల పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండదండ, ఆర్థిక సహాయం



నర్సింహుల పేట నవంబర్ 24 సూర్యా మేజర్ న్యూస్. మృతుని కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండాదండ,ఆర్థిక సహాయం. ఆదివారం మండలం పడమటిగూడెం గ్రామంలో గత కొంతకాలంగా రెండు కిడ్నీలు ఫెలై అనారోగ్యంతో బాధపడుతూ బాధ వెంకన్న అనే వ్యక్తి మృతి మృతి చెందగా అతని కుటుంబం చాలా నిరుపేద కుటుంబము కావడంతో అతని కుటుంబానికి పడమటి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ గ్రామపార్టీ అధ్యక్షుడు దారం వేదయ్య మరియు బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకన్న తదితరులు కలిసి 5వేల రూపాయల ఆర్థిక సహాయం మరియు 125 కేజీలు సన్న బియ్యం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎన్నో కుటుంబాలకు సేవ చేసాము, మరియు ఇకముందు కూడా గ్రామంలో ప్రతి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిమ్ముల వెంకట్ రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీశైలం, బిఆర్ఎస్ నాయకులు కుంభాల లింగయ్య,పాతూరి వెంకటరెడ్డి, అలవాల యాకన్న , చిదిమిళ్ళ యుగేందర్ ,అబ్దుల్ రెహమాన్, పిట్టల లింగయ్య మరియు గ్రామస్తులు ఓర్సు రమేష్,చిడిమిళ్ళ ఆనంద్, బాధ వెంకన్న, భూక్యా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జైలు శిక్ష తోమ్మిది మందికి జరిమానా



చిట్యాల, నవంబర్24, మేజర్ న్యూస్: మండల పరిధిలో పోలీస్ శాఖ నిర్వహించే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఇద్దరికి జైలు శిక్ష, తొమ్మిది మందికి జరిమానా విధించినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం 11 మందిని భూపాలపల్లి కోర్టుకు హాజరు పరచగా జడ్జి శ్రీ రామచంద్ర రావు ఇద్దరు వ్యక్తులకి రెండు రోజుల జైలు శిక్షతో పాటు జరిమాన, వీరితో పాటు మరో తొమ్మిది మందికి జరిమాన వించినట్లు ఎస్సై చెప్పారు. మండలంలోని గ్రామాలలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడుతున్నట్లు, వాహన దారులు మద్యం సేవించి వాహన నడప రాదని,మద్యం సేవించి పట్టుబడితే జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తామని, మైనరులకి వాహనాలు ఇవ్వరాదని ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# నర్సంపేట కోర్టులో ఈ సేవ కేంద్రం వర్చువల్ గా ప్రారంభం

## హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



వరంగల్ లీగల్: నవంబర్ 24 :మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ జిల్లా కోర్టు పరిధిలోని నర్సంపేట కోర్టులో కక్షిదారుల సౌకర్యార్థం ఈ- సేవ కేంద్రాన్ని వర్చువల్ గా (వీడియో లింక్ ఏజ్ )ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి నరసింహారావు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవా సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.చండీశ్వరీ దేవి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.రవి, యస్.కిరణ్ కుమార్, సహాయ ప్రభుత్వ న్యాయవాదులు కె.సంజయ్ కుమార్, బి.శివ, న్యాయవాదులు రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సహా ఇతర న్యాయమూర్తులు మహిళా కారాగారాన్ని సందర్శించి, వారి ఆరోగ్య, వ్యక్తిగత పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు సూచనల కొరకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని తెలిపారు.

# రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బంతి,మునగతోటల పరిశీలన**

**రైతులు విభిన్న పంటల సాగుపై దృష్టి సారించాలి**

**పత్తి తేమశాతం 12 లోపు ఉన్నప్పుడే మార్కెట్ కు తరలించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ**



గీసుగొండ నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ఎప్పుడు ఒకే రకమైన పంటను కాకుండా విభిన్న పంటలు వేస్తే మంచి ఫలితాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని పాకనాటి సురేష్ వ్యవసాయ క్షేత్రంలో కంబైన్డ్ హార్వెస్టర్ తో కోస్తున్న వరి పంటను జిల్లా కలెక్టర్ సత్య శారద,జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పరిశీలించారు.హార్వెస్టర్ ద్వారానే రైతులు వరికోతలు చేస్తున్నందున హార్వెస్టర్ బ్లోయర్ స్పీడ్ 18-20



ఆర్.పి.ఎం ఉండే విధంగా వాటి యజమానులు చూసుకుంటే తాలు, చెత్త పోయి కొనుగోలు కేంద్రాల వద్దకు నాణ్యమైన వడ్లు వస్తాయని తద్వార రైతులకు మంచి ధర (ర్నూ 2830) వస్తుందన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి రాకుండా ఒక క్రమ పద్ధతి పాటించాలని,పి.పి.సి నిర్వాహకులు ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరిచిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించే విధంగా రైతులు ఎ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాక్స్ గీసుగొండ వద్ద పి.పి.సి ఏర్పాట్లను పరిశీలించారు.తర్వాత పత్తి తీస్తున్న రైతులతో మాట్లాడారు.తేమశాతం 8-12 ఉన్న పత్తిని లూజ్ గా మార్కెట్ కు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం ప్రక్కనే ఉన్న బంతి, మునగ తోటలను వారు పరిశీలించారు.రైతులు కూరగాయల తోటలు పండిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు.దగ్గరలోనే వరంగల్ నగరం ఉన్నందున డిమాండ్ ను బట్టి కూరగాయల సాగు చేపట్టాలన్నారు. రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు పండించడం కాకుండా విభిన్న పంటల సాగు చేస్తే నేల బాగుపడటమే కాకుండా మంచి లాభాలు కూడా పొంద వచ్చన్నారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఎ.ఓ అనురాధ,స్థానిక ఎ.ఓ. పి.హరి ప్రసాద్ బాబు, ఎ.ఈ.ఓ ఎం.కావ్య, సెక్రటరీ కె.ప్రదీప్, గీసుగొండ ఎఫ్.పి.ఓ సభ్యులు ,రైతులు వజ్ర రాజు, డోలె రాజు ,గుండెకారి సాంబరాజు తదితరులు ఉన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**


జనగామ అర్బన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ₹ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయని కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించు కోవాలని వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించు కోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు సంబందించి హౌస్ లిస్టింగ్ ప్రకారం సర్వే పూర్తి అయ్యిందని ఇంకనూ ఎవరైనా తమ కుటుంబ వివరాలు ఇవ్వాల్సి ఉంటే గ్రామం లో అయితే పంచాయతీ సెక్రటరీ కి అలాగే మున్సిపల్ అయితే వార్డు ఆఫీసర్ కి గాని 76739 71836, 84668 51968, 99481 87334 ఈ మూడు ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేసి అయినా వివరాలను రెండు రోజుల్లో ఇవ్వలిసింది గా క్షేత్ర స్థాయి అధికారుల






ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.అలాగే డేటా ఎంట్రీ గురించి మాట్లాడుతూ సేకరించిన సర్వే వివరాలను పక్కాగా ఆన్లైన్ లో నమోదు చేసేందుకు సరిపడా డేటా ఎంట్రీ ఆపరేటర్ లను తీసుకోవడం జరిగిందని, జిల్లా, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ లో సర్వే వివరాలు పక్కాగా నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చమన్నారు. ప్రభుత్వ స్కూల్ లలో,హాస్టల్ లలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేయడం తో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీ లు చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతుందా .. లేదా అనే అంశం పైన నివేదికలను తెప్పించుకున్నట్లు కలెక్టర్ వివరించారుజిల్లా లో ఉన్న అన్ని హాస్టల్ లో పాఠశాలలో విద్య తో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందేలా తగు జాగ్రత్త లు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఫోర్జరీ తో రిజిస్ట్రేషన్....పొక్కడంతో కాన్సలేషన్


भारतीय गैर न्यायिक
एक सौ रुपये
Rs. 100
ONE HUNDRED RUPEES
₹ 100
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
AX 895561
విక్రయ దస్తావేజు

**సంతకాలు ఫోర్జరీ తో సక్కటి పని**

**కాసులకు కక్కుర్తి**

**సంతానాన్ని ఏకం అని సృష్టించిన వైనం**

**తప్పుడు మరణ ధృవీకరణ పత్రం సైతం**

**జల్సాలకు అలవాటు పడే ఇలా చేస్తున్నాడా..?**

**పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేస్తారా..?**

నర్సంపేట, నవంబర్ 24,సూర్య మేజర్ న్యూస్: జల్సాలకు అలవాటు పడిన ఒక యువకుడు తనకున్న తెలివితో తప్పుడు పత్రాలు సృష్టించి తప్పుడు పత్రాల పై గ్రామ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి సంతానం ఉన్న ఏకం అని దస్తావేజు సృష్టించి పనికి ఆటంకం కలగకుండా పైసలు పంచి చనిపోయిన వ్యక్తి యొక్క ఆస్తిని కొట్టేసే పని చేసిన సంఘటన నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వేదికన జరిగింది.సదరు యువకున్ని చిత్రాలు తెలిసి అందరూ అవాక్కు అవుతున్నారు అంటే రాకింగ్ వ్యక్తి మామూలుగా అధికారులను బురిడీ కొట్టియలేదు.వివరాల్లోకి వెళితే...మండలంలోని చంద్రాయపల్లి గ్రామానికి చెందిన మంగమ్మ కు ముగ్గురు కుమారులు ఉన్నారు.మంగమ్మ నవంబర్ 9,2021లో మరణించారు.అయితే వాటికి గ్రామంలో 4-9 ఇంటి నంబర్ తో ఇల్లు ఉంటుంది.మంగమ్మ మనువడు కన్ను ఆ ఇంటి పై పడి ఎలాగైనా కొట్టేయాలనుకుని మంగమ్మ కి ఏకైక కుమారుడు ఉన్నాడని దస్తావేజు సృష్టించారు.అంతే కాకుండా తప్పుడు మరణ ధృవీకరణ పత్రం సృష్టించడమే కాకుండా దానిపై ఆ గ్రామ కార్యదర్శి సంతకం సైతం ఫోర్జరీ చేసి పత్రాలను రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇవ్వడంతో దస్తావేజు లేకరి పై ఉన్న అతి నమ్మకం,కార్యాలయంలో జరిగే రోజు వారి కార్యకలాపాల్లో భాగంగా పత్రాలను పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తరువాత సవరణ,విషయం బయటకు పొక్కడంతో రద్దు చేశారు..

– కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేశారు...

గ్రామ పంచాయతీ కి చెందిన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించాలంటే ఇంటి పన్ను రశీదు,గ్రామ పంచాయతీ ధృవీకరణ పత్రం కావాల్సి ఉంటుంది.మంగమ్మ మరణించింది కాబట్టి మరణ ధృవీకరణ పత్రం కూడా కావాల్సి ఉంటుంది. అధికారికంగా వెళితే రావనుకుని ఏకంగా కార్యదర్శి మధు సంతకాన్ని ఫోర్జరీ చేశారు.ఈ విషయాన్ని స్వయంగా కార్యదర్శి మధు ధ్రువీకరించారు. గ్రామానికి చెందిన జరుపుల రాకేష్ ఇదంతా చేసినట్లు కార్యదర్శి మధు తెలిపారు.ఇదొక్కటే కాదని గ్రామ పంచాయతీ రికార్డులు సృష్టించడం లో రాకేష్ ఘనుడు అని లోన్లు ఇప్పిస్తానని అందుకు అవసరమైన పత్రాలన్ని సృష్టించి సంతకాలు ఫోర్జరీ చేస్తాడని తెలిపారు.గ్రూప్ 2 పరీక్ష ప్రిపరేషన్ లో ఉన్నట్లు తెలిపి త్వరలో ఫోర్జరీ కేసు పెడతానని తెలిపారు.


FORM NO. 6
GOVERNMENT OF TELANGANA
PANCHAYATH RAJ DEPARTMENT
DEATH CERTIFICATE

– నేను మరణ ధృవీకరణ పత్రం పెట్టలేదు – జరుపుల రాకేష్

కార్యదర్శి మధు తెలిపిన వివరాల ప్రకారం జరుపుల రాకేష్ వివరణ కోరగా చనిపోయిన మంగమ్మ తన అమ్మమ్మ అని చెబుతూ తప్పు చేశామని తెలిసి రద్దు చేసినట్లు తెలిపారు.అంతే కాకుండా మరణ ధృవీకరణ పత్రం నేను పెట్టలేదు అన్నాడు.

– మరణ ధృవీకరణ పత్రం ఎక్కడిది..–

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారిక పత్రాలు తీసుకోగా గ్రామ పంచాయతీ పన్ను రశీదు మరియు మరణ ధృవీకరణ పత్రం జత ఇచ్చారు.అందులో ఉన్న మరణ ధృవీకరణ మేము సమర్పించలేదని దస్తావేజు సృష్టికర్త రాకేష్ అంటున్నారు.మరి ఎవరు మరణ ధృవీకరణ పత్రం సృష్టించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎవరైనా సృష్టించారా లేక దస్తావేజు లేఖరి ఏమైనా సృష్టించారా అనేది జిల్లా అధికారులు విచారణ చేయిస్తే తెలుస్తుంది.

– సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతుంది...?

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతుంది ఈ ఘటన వెలుగులోకి వచ్చాక కలుగుతున్న అనుమానం.ఒక రిజిస్ట్రేషన్ చేసే సమయంలో నలుగురు అధికారులు దస్తావేజులను పరిశీలిస్తారు.ఒక్కరూ కూడా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కానీ ఫ్యామిలీ మెంబర్ అఫిడవిట్ కానీ అడగలేదు.దస్తావేజు లేఖరి చెప్పినట్లు మరణించిన మంగమ్మ కి సంతానం గురించి కూడా విచారణ చేయలేదు.ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ ఒకరి ఆస్తిని ఇంకొకరికి కనీస పత్రాలు గమనించకుండా చేస్తున్నారని బాహాటంగానే చెబుతున్నారు.డాక్యుమెంట్ కి ఒక రేటు ఉంటుందని,ఇటువంటి వాటికి భారీగా చేతులు మారుతాయని వినికిడి.అందుకు సాక్ష్యంగా పలు రాకేష్ చేసిన పనులు చూస్తే అర్థం అవుతుంది.టాస్క్ ఫోర్స్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేయిస్తే రాకేష్ చేసే పనులు,మోసాలు బయటికి వచ్చే అవకాశం ఉంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పైసలు ఉంటే చాలు ఎవరి ఆస్తి అయిన రిజిస్ట్రేషన్ చేయొచ్చు అనేలా పరిస్థితులు మారినట్లు సంఘటనలు చూస్తే తెలుస్తుంది.ధర కట్టి దస్తావేజు తయారు చేయాల్సిన దస్తావేజు లేఖరులే ఇలా దారుణాలు చేస్తుంటే కట్టడి చేయాల్సిన అధికారులే కాసుల కోసం పనిచేయడం ఒకింత ఆశ్చర్యమే. ఈ ఘటన పై జిల్లా అధికార యంత్రాంగం ఏవిధంగా స్పందిస్తారు అనేది వేచి చూడాలి.

# గాంధీనగర్ సమీపంలో రోడ్డు ప్రమాదం

### అదుపుతప్పి విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన కారు

### నలుగురికి స్వల్ప గాయాలు

భూపాలపల్లి (రూరల్) నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: గాంధీనగర్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు అదుపుతప్పి 11 కెవి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ కు చెందిన కలికోట శంకరమూర్తి ఆయన భార్య భాగ్యలక్ష్మి వారి కుమారుడు మనోజ్ తో పాటు వారి బంధువైన రజిని తో కలిసి వరంగల్ నుండి గణపురం మండల కేంద్రంలోని బంధువుల ఇంటికి కారులో వస్తున్న క్రమంలో గాంధీనగర్ మూలమలుపు దాటి మిషన్ భగీరథ బైపాస్ రోడ్డు వద్ద గణపురం వెళ్లే కల్వర్టు సమీపంలో అతివేగంగా వచ్చి 11 కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ వల్ల గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదకరంగా మారింది కారు నడుపుతున్న వ్యక్తి మట్టి రోడ్డును అంచనా వేయలేక కారు అదుపుతప్పింది కుడివైపున ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొని కాలువలో పల్టీ కొట్టింది జర ఈ ప్రమాదంలో శంకరమూర్తి ఆయన కుమారుడు మనోజ్ వారి బంధువు రజినికి స్వల్ప గాయాలు కాగా శంకరమూర్తి భార్య భాగ్యలక్ష్మి కి మెడకు గాయాలు కాగా 108 వాహనంలో వారిని గ్రామస్థులు చికిత్స నిమిత్తం





ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో 11 కెవి విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన విద్యు సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణ కోసం ట్రాన్కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టారు.



# దేశానికి దిక్సూచి జనసేన

### జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ



స్టేషన్ ఘనపూర్ ,నవంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెరగని ముద్ర వేసి దేశానికి దిక్సూచి అయ్యారని జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు.ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో పృథ్వి మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో యన్డిఏ మహా కూటమి అభ్యర్థుల తరుపున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసి ప్రచారం చేసిన అన్నీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు.మహారాష్ట్ర రాజకీయ చరిత్రలోనే బీజేపీ ఎప్పుడు గెలవని స్థానాల్లో కూడా అభ్యర్థులను గెలిపించి జాతీయస్థాయిలో రికార్డు సృష్టించారని తెలిపారు.పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహాలతో దేశం మొత్తం జనసేన వైపు చూస్తుందన్నారు.జాతీయ రాజకీయాల్లో అధినేత పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో జనసేన బలమైన పార్టీగా మారబోతుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాజకీయాల్లో కూడా జనసేన చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు.తెలంగాణలో ప్రజల తరుపున జనసేనపార్టీ పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ఆరు గ్యారంటీల అమలుకై జనసేన పోరాటానికై సిద్ధమైనట్లుపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్,మునిగాల పవన్,భాషబోయిన సమ్మయ్య,అక్కెనపల్లి సాయి, గ్యార బన్నీ, సంజయ్,ఉస్సన్ తదితరులు ఉన్నారు.

# స్వయంభూ శ్రీ మిట్ట రామ లింగేశ్వరుడికి మహా రుద్రాభిషేకం

### హోమం నిర్వహించిన తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ

కాజీపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో మడికొండ శ్రీ సీతారామస్వామి మరియు స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా రుద్రాభిషేకం, హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశం కాజీపేట లో రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మరియు కాజీపేట రైల్వే డివిజన్ నిర్మాణంలో ఎలాంటి ఆటంకాలు జరగకుండా దేవతామూర్తుల అనుగ్రహంతో సకాలానికి పూర్తి కావాలని అదేవిధంగా, ఈ రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం మడికొండ శ్రీ






సీతారామ స్వామి మరియు స్వయంభు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయ భూములు ఈ దేవతామూర్తుల అనుగ్రహంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి రైల్వే శాఖకు అందించడంలో దైవాను గృహం జరిగిందని భావిస్తూ ముందుగా తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ దేవతామూర్తులకు కృతజ్ఞత తో మహారుద్రాభిషేకం, హోమం నిర్వహించడం జరిగింది. ఈ మహా రుద్రాభిషేకం, హోమంలో పాల్గొన్న తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింఘారావు, వైస్ చైర్మెన్లు గుట్టపు సుధాకర్ రావు, పి. రమేష్, ఎస్. రాజేశ్వర్ రావు, డి. రవీందర్, ఎమ్.కె. మూర్తి, శివ, కో, కన్వీనర్లు బి. మాధవరావు, అనుమాల శ్రీనివాస్, వీ. నగేష్, జి. భాస్కర్, సంపత్ తో పాటు శ్రీ సీతారామ స్వామి మరియు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రఘుచందర్, ప్రధాన అర్చకులు : అభిలాష్ మరియు వేదంపండితులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

### వర్గీకరణను అడ్డుకునే ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదు?

### మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్

వర్ధన్నపేట, 24నవంబర్(మేజర్ న్యూస్ సూర్య): ఏబిసిడి వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయడం లేదని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను నరసయ్య లు ప్రశ్నిం చారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఆగస్టు 1న తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో కొంతమంది ఏబిసిడి వర్గీకరణను అడ్డుకునేందుకు కాం గ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యా ప్తంగా ఏబిసిడి వర్గీకరణ వ్యతిరేక ఉద్యమా న్ని చేపడుతూ మాల మాదిగల మధ్య చిచ్చులు పెడుతున్నారని అన్నారు. స్వయం గా అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు దాన్ని అడ్డుకోవాలని చూస్తున్నా మరి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వారిని హెచ్చరిం చకుండా సస్పెండ్ చేయకుండా ఉండడం అనేది విడ్డూరంగా ఉందన్నారు. అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని కాదని ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పని చేస్తున్న వారిని కనీసం కూడా హెచ్చరించకపోవడం ఆందోళనగా ఉందన్నారు. ఏది ఏమైనా ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉండాలని, రాష్ట్రంలో ఉన్న మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.కాదని మాలలు చేసే ఒత్తిడిలో మాదిగలకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో మాదిగల చేతిలో వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నష్టపోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, టీఎంఆర్పిఎస్ నాయకులు మరుపట్ల అంజయ్య, మాస్ నాయకులు మారపల్లి ఎల్లయ్య,చంద్రమౌళి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మామిండ్ల చంద్రయ్య,తూల్ల అనిల్,తదితరులు పాల్గొన్నారు.





### కాంగ్రెస్ సోషల్ మీడియా కోకన్వీనర్ కు పితృవియోగం

చిట్యాల, నవంబర్ 24, మేజర్ న్యూస్: మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి సోషల్ మీడియా కన్వీనర్ మక్కెన కార్తీక్ తండ్రి మక్కెన వెంకటప్పయ్య ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకిరాల మధు వంశీకృష్ణ మృతుని కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మక్కెన కార్తీక్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటప్పయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు. అనంతరం మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన మహేష్ తండ్రి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా పార్టీ కార్యదర్శి చిలుకల రాయకొముురు, గంగాధర రవి, బొజ్జం వేణు, నక్క భాస్కర్, రామచంద్రమూర్తి తదితరులు ఉన్నారు.

### సోషల్ మీడియా ఇన్చార్జికి కాంగ్రెస్ నేతల పరామర్శ



చిట్యాల, నవంబర్ 24 మేజర్ న్యూస్: మండలంలోని గుంటూరు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు మక్కెన కార్తీక్ తండ్రి వెంకటప్పయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరు పతి, నాయకులు వెంకటప్పయ్య మృత దేహనికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గడ్డం కొమురయ్య కామిడి రత్నాకర్ రెడ్డి, గుండెపురెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బోట్ల రవి, గజ్జి రవి, కిరణ్, బండి రాజు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు




భీమదేవరపల్లి నవంబర్ 24 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాంపల్లి రాజయ్య మనుమరాలు వేదాన్షి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను ఆహ్వానించగా ఆయన కోరిక మేరకు వారి మనవరాలు పుట్టినరోజు వేడుకలకు హాజరై అక్షింతలు వేసి దీవించారు.మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీటీసీ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మండల సురేందర్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# శ్వేతార్కగణపతి ఆలయ నిర్వహణలో
# ఘనంగా కార్తీక వనభోజనాలు

కాజీపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) పవిత్ర కార్తీకమాసం సందర్భంగా హసన్పర్తి వద్ద గల చింతగట్టు క్యాంప్ దగ్గర ఉన్న మామిడి తోటలో కార్తీక వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాజీపేట శ్వేతార్క గణపతి దేవాలయంలో కార్తీక మాసం ఉత్సవాల సందర్భంగా వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు, ఈ సారి చింతగట్టు క్యాంపు వద్ద ఉన్న శ్రీమతి శ్రీ శ్రీధర్ రెడ్డి సుభాషిని దంపతులు ఏర్పాటు చేసిన మామిడితోటలో వరంగల్, జనగామ, నల్గొండ, కరీంనగర్ జిల్లాల నలుమూలల నుంచి విచ్చేసిన సుమారు 500 మంది భక్తులతో కార్తీక వనభోజనాలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపూజ, వాల్మీక పుట్టపూజ, సామూహిక రుద్రాభిషేకములు, సామూహిక సత్యనారాయణ వ్రతం జరిపి శివకేశవులకు ప్రీతిపాత్రమైన బిల్వ, ఉసిరి, రావి, తులసి, జమ్మి వంటి దేవతా వృక్షాల వద్ద వనభోజనాలు, ఉసిరి కాయలతో దీపారాధన వంటివి ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు కార్తీక వనభోజనోత్సవం జరిగింది. అయినవోలు సాయికృష్ణ శర్మ మాట్లాడుతూ పవిత్రమైన





కార్తీకమాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేయడం శ్రీ మహావిష్ణువు కి అత్యంత ఇష్టమని చెప్పారు. కార్తీక దామోదర వనభోజన మహోత్సవం శ్వేతార్కగణపతి ఆలయం తరపున ఈ తోటలో నిర్వహించడం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని శ్రీధర్ రెడ్డి, సుభాషిని మరియు నలుగు రగోతం రెడ్డి దంపతులు తెలిపారు. శ్వేతార్క గణపతి ఆలయ మేనేజర్ ఎల్ రవి మరియు కార్తీకమాస నిర్వాహక ఇన్చార్జిలు తుమ్మ శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, కొమటాల భాస్కర్ మాట్లాడుతూ ఈనాటి వనభోజనంలో కాజీపేట, హనుమకొండ, వరంగల్ పుర ప్రముఖులు డాక్టర్లు, వ్యాపారస్తులు కాజీపేట రైల్వే డిపార్ట్మెంట్ మరియు దేవాలయ అర్చకులు కందికోట శ్రీనివాస్ శర్మ, మనోజ్ త్రిపాఠి, రోహిత్ ఉపాధ్యాయ, హరికృష్ణస్వామి, వేణుగోపాల స్వామి, దయాకర్ స్వామి, వీఆర్వో మణిదీపక్, వలపదాసు శ్రీనివాస్, రాజేష్ కన్నా, పుల్యాల అరుణ్ రెడ్డి, మహేష్ రెడ్డి, వరికోల్ సాయి, పాక సాత్విక్, పాక పవన్, రాజేందర్, డాక్టర్ సరిత శ్రీ, యేలుగూరి వేణుగోపాల్, పద్మ, శ్రీన్నమ్మ శ్రీనివాస్, రాధా, విజయ్ కోటి, జయమ్మ, మంజుల, కమటాల కవిత, మాదాసి కవిత, ఉమాదేవి, సాయి తేజ, హేమలత రెడ్డి కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.



## పరకాల ఎమ్మెల్యే రేవూరిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్టిసి డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్

పరకాల, నవంబర్ 24, సూర్య న్యూస్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఆదివారం పరకాల ఆర్డిసి డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా లతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్మికుల సమస్యల పై వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో పరకాల ఆర్టిసి డిపో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయ్ అసోసియేషన్ అధ్యక్షులు లావుడ్య గోవర్ధన్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఈఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల కళాజాత



గణపురం (రూరల్) నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించేందుకు ఆదివారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిపిఆర్ఓ శ్రీనివాస్ లఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో పాటల రూపంలో ప్రదర్శించారు. కళాజాత బృందం నిర్వహించిన కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మహంకాళి యాకుబ్ దుప్పటి రవి స్వప్న రజిత ఖలీల్ పాషా అనిత చంటి శ్యామల ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కటుంబానికి ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్, నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన కొంతం లక్ష్మీనారాయణ అనారోగ్యం తో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్ సహకారంతో ఎల్ ఓ సి కి దరఖాస్తు చేసుకోగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో మంజూరు అయిన రెండు లక్షల 50 వేల ఎల్ఓసిని ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎల్ఓసి అందించేందుకు కృషి చసిన మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్ కు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 26న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి



## అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలి
## లేబర్ ఆఫీస్ లో దళారుల వ్యవస్థను నిర్మూలించాలి
## సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్

గీసుగొండ నవంబర్ 24 మేజర్ (సూర్య): సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ పామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపుమేరకు ఈనెల 26న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాని విజయవంతం చేయాలని సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో బిల్డింగ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ సమావేశం గోరుకంటి రమేష్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధా నాలకు నిరసనగా ఈనెల 26వ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు,కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించాలని,రుణమాఫీ చట్టం చేయాలని,లేబర్ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని,కాంట్రాక్టు విధానాన్ని నిషేధించాలని, రైతుల పంట రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, కనీస వేతనం నేలకు 2వేలు,పెన్షన్10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం 200 రోజులు అమలు చేయాలని,రోజుకు 600 రూపాయల ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ బిల్లును ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, లేబర్ ఆఫీస్ లో దళాలరుల వ్యవస్థను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తోగటి బ్రహ్మాచారి, బిల్డింగ్ సంఘం కోశాధికారి ధూపాకి రాజు,సహాయ కార్యదర్శి గుండా రమేష్,ఇప్ప శ్రీనివాస్,రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న ధాన్యం బోనస్ బోగస్ కాదు సార్ధకమైంది

**నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తున్న**

**నియోజకవర్గంలో 18 కోట్లతో అభివృద్ధి పనులు**

**ప్రతిపక్ష నాయకులు దివాలకోరు రాజకీయాలు మానుకోవాలి**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలు చేసి బోనస్ 500 రూపాయలు ఇవ్వడంలో సార్ధకమైందని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోఎన్పిడిసిఎల్, ఎస్డిఎఫ్,ఎంఎన్ఆర్ ఈజిఎస్, కుడా, జిడబ్ల్యూఎంసి ద్వారా సిసి రోడ్లు, కమ్యూనిటీ హల్లు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయితీ భవనాలు అలాగే లో ఓల్టేజ్, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండడానికి విద్యుత్ శాఖ ద్వారా సబ్ స్టేషన్ల నిర్మాణానికి సుమారు 18కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబందించిన ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామాల స్థానిక నాయకులకు అందజేసినట్లు తెలిపారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడాని 6కోట్ల రూపాయలతో 132/33కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. దింతో నియోజకవర్గంలో చాల వరకు లో ఓల్టేజ్ సమస్య తగ్గిందని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నాలుగు 33/11కెవి సబ్ స్టేషన్ల నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చినట్లు తెలిపారు. చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్ గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామాలలో 33/11కెవి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ కు డీఈ ఆఫీస్ మంజూరు అయిందని కానీ భవనం లేదని కావున 132/33కెవి సబ్ స్టేషన్ ఆవరణలో కోటి రూపాయలతో డీఈ కార్యాలయ భావన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వీటికి సంబందించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ధర్మసాగర్ మండలం రాయగూడెంలో 33/11కెవిసబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయిందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకుండా జనగామ జిల్లాలో 222/132కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ డిఎఫ్ కింద కోటి రూపాయలతో రఘునాథపల్లి మండల కేంద్రంలో మహిళా కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు, అశ్వరావుపల్లిలో మహిళా కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 5లక్షలు, ఇబ్రహీంపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు,ఫతేషాపూర్ లో ఏస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షలు కోడూరులో కురుమ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 3.75లక్షలు కెటాయించడం జరిగిందన్నారు.అదేవిదంగా లింగాలఘనపూర్ మండలం చీటూరులో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు,జఫర్ గడ్ మండలం కొనాయిచలంలో ఎస్సి కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు. రఘునాథపల్లిలో గౌడ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 10లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హల్ నిర్మాణానికి 5లక్షలు,జఫర్ గడ్ మండల కేంద్రంలో సముద్రాల రమేష్ ఇంటి నుండి కుమారస్వామి ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణానికి 3.70లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు నుండి



సముద్రాల నర్సయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 5లక్షలు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 16 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు.కుడాద్వారా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో కోటి 76లక్షలతో రోడ్ వైడెనింగ్, సిసి రోడ్డు చేపట్టనున్నట్లు తెలిపారు.జిడబ్ల్యూఎం సి నుంచి ఉనికిచర్ల, రాంపూర్ లలో 80లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈజిఎస్ నిధుల ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం



సుమారు 18కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు అభివృద్ధి పనులకు ఈ రోజు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. హరీష్ రావు, కేటీఆర్ లు అధికారం కోల్పోయి అక్కసుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు జరగడం లేదు, బోనస్ అందడం లేదు అని దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. హరీష్ రావు, కేటీఆర్ లు జనగామకు రావాలని వారి అనుమాలు తప్పని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి కృషి చేస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు దివాలకోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హరీష్ రావు బోనస్ బోగస్ అయిందని మాట్లాడుతున్నారని బోనస్ బోగస్ కాలేదని బోనస్ అనేది సార్ధకం అయిందన్నారు. కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలు వీలైతే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఏద్దేవా చేశారు. వయనాడ్ లో 4లక్షల పైచిలుకు మెజారిటీతో భారీ విజయం సాధించిన ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రియాంక గాంధీ గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారజోడు రాంబాబు, మార్కెట్ చైర్ పర్సన్ జాలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్వర్ రెడ్డి,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,రాష్ట్ర నాయకుడు లింగాజీ,జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,నాగరబోయిన యాదగిరి, సింగపురం వెంకటయ్య,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

**కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేపించి పద్మశాలీ అని రాయాలి**

**కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు పద్మశాలీలకు సంక్షేమ పథకాలు అందించాలి**

**కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమంలో ఈగ మల్లేశం**



వర్దన్నపేట 24నవంబర్(మేజర్ న్యూస్ సూర్య): ఆదివారం కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం పద్మశాలీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలీ సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కానీ,ప్రస్తుత ప్రభుత్వం కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కులాల మీద రాజకీయాలు నడుస్తున్నటువంటి తీరు చూస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలీలకు రావలసిన సంక్షేమ ఫలాలు అందించడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అనే పేరు మీద సర్వే జరుపుతున్నందున మీరంతా సమగ్ర సర్వేకు సహకరించి మీ కుటుంబంలో ఉన్నటువంటి సభ్యుల పేర్లు నమోదు చేస్తూ తప్పనిసరిగా పద్మశాలీలు అని విధిగా రాయాలని సూచించారు.ఏ కులానికైనా జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఈ ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలు వెనుక పడటానికి కారణం మన జనాభాను మనం నిరూపించుకోకపోవడమేనని తెలిపారు.సమగ్ర సర్వేను ఉపయోగించుకొని తప్పనిసరిగా విధిగా పద్మశాలీ అని రాయాలని కోరారు.కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉన్నాయి. కానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్న ఏకైక కులం పద్మశాలీ కులం అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీ కులస్తులకు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తమకు అత్యధిక సీట్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమకు రావలసిన సంక్షేమ పథకాలకు కూడా సింహ భాగం కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎప్పుడు లేని విధంగా నేడు పద్మశాలీల సంఘటితాన్ని చూస్తే చాలా సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో మునుముందుకు పోవాలని ఆశించారు.ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఈగ మల్లేశం శాలువా కప్పి, మెమెంటో అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం,ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, అర్బన్ అధ్యక్షులు కుసుమ సతీష్,జిల్లా యూత్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు,జిల్లా నాయకులు రామ బాబురావు,మార్గం ఎల్లయ్య,డిఎన్ మూర్తి, చిప్ప వెంకటేశ్వర్లు,పాసికంటి రమేష్,పోతన వెంకటేశ్వర్లు,తుమ్మ రమేష్,సురేందర్, సూర్యనారాయణ,రాజు,వివిధ హోదాలలో ఉన్న పద్మశాలీలు,ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సైను సతీష్ సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



మరిపెడ,నవంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):ఉత్తమ ప్రతిభ కనపర్చి తెలంగాణ డిజిపి చేతుల మీదుగా మరిపెడ ఎస్సై సతీష్ ప్రశంశలతో పాటు రివార్డ్ అందుకున్న సందర్భంగా మరిపెడ కాంగ్రెస్ నాయకులు ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించి మరెన్నో అవార్డులు,రివార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్,సయ్యద్ సర్వర్, ఫ్రూట్ అప్సర్,బల్లెం రవి,భయ్యా లింగయ్య, రమేష్ నాయక్,రవి,శీను, గోరే రహీం,అప్సర్, పరశు రాములు,రెగ్జిన్ మహబూబ్ పాషా , ఖాజాపాషా,తదితరులు పాల్గొన్నారు.

## యాచకునికి దుప్పట్లు అందజేత



కేసముద్రం,నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న యాచకునికి గిరిజన బాలికల గురుకుల కళాశాల చైర్మన్ బొట్టు రమేష్ ఆదివారం దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా యాచకునికి ప్రతిరోజు ఉదయం అల్పాహారం జీవితాంతం అందజేస్తానని రమేష్ తెలిపారు. చలి తీవ్రత ఎక్కువ ఉండటంతో ఇబ్బంది పడుతున్న యాచకున్ని చూసి చలించిపోయి చలి నుంచి రక్షణగా ఉండేందుకు దుప్పట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. రమేష్ మానవతా దృక్పదాన్ని పలువురు అభినందించా రు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అయూబ్ ఖాన్, తోట సుధాకర్ పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



ఇనుగుర్తి, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి సూరయ్య ఇటీవలే వేములవాడలో గుండెపోటుతో అకాల మరణం చెందగా ఈ విషయం తెలుసుకున్న కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం యూనియన్ అధ్యక్షుడు చిలుముల మహేష్ ఆధ్వర్యంలో మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతి చెందిన తోటి యూనియన్ సభ్యుడి కుటుంబానికి కేసముద్రం మండల టాక్సీ డ్రైవర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో 31,500/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుముల మహేష్ ,ఉపాధ్యక్షులు పి%శీ%గిలి సంతోష్,కార్యదర్శి నాగుల్ మీరా,కోశాధికారి నరసయ్య మరియు కార్యవర్గ సభ్యులు చిరుత వెంకటేశ్వర్లు,చాపల మదు నాగుల్ పాషా,గణేష్,అనిల్,రాజేష్, సన్నీ,అభిలాష్,సంతోష్,దత్తు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా న్యాయం చేయాలి



మహబూబాబాద్,నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో మాస్టీన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బుద్ధుల రమేష్, నాగెల్లి వెంకన్న, పొన్నాల వీరాస్వామి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నూతన కమిటీ మరియు సదస్సుకు హాజరైన మాస్టీన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగెల్లి నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ప్రకటించి అనంతరం వారు మాట్లాడుతూ మాస్టిని కుల ప్రజలను ఎస్సీ ఏ జాబితాలోకి తీసువచ్చి ఇంతకాలం తాము పడిన కష్టాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా న్యాయం చేయాలని తాము వర్గీకరణకు వ్యతిరేకం కాదని కానీ తమకు ఇప్పటివరకూ అందని ద్రాక్షగా మిగిలిపోయిన దళితులకు మూడు ఎకరాలు, పేదలకు పక్కా ఇల్లు, ఇంటికొక ట్రాక్టర్, ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న తమ మాస్టీన్ లకు గిరిజనులకిచ్చే సదుపాయలు, పథకాలు వర్తింపజెయాలని, పొడు భూములకు తమకూ పట్టాలు ఇచ్చి తమ అభ్యున్నతికి పాటుపడాలని, చట్టసభల్లో, గ్రామపం చాయతీలలో తమకు ప్రతినిధ్యం వహించేలా చర్యలు చేపట్టాలనేహోడిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేసే వరకూ తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాస్టీన్ లను ఏకం చేసి పోరాటం చేసేందుకు సమాయాత్తం అవుతున్న దిశగా అన్ని జిల్లాలలో కమిటీలు వేసి సన్నద్ధం చేస్తున్నామని ఆదివారం మానుకోట జిల్లా కమిటీగా జిల్లా అధ్యక్షులు నాగెల్లి వెంకన్న, ఉపాధ్యక్షులుగా పొన్నాల వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల వీరాస్వామి, జిల్లా బాద్యులుగా నాగెల్లి వెంకన్న,పొన్నాల దర్గయ్య, నాగెల్లి ఎల్లయ్య, నాగెల్లి ఉపేందర్, నాగెల్లి నాగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలోనాగెల్లి కృష్ణయ్యమాస్టీన్ కులస్తులుజిల్లారాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

# హరిత పార్థివదేహానికి నివాళులు కుటుంబ సభ్యుల పరామర్శ





## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల నవంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఎడ్ల రవి సతీమణి ఎడ్ల హరిత అనారోగ్యం కారణంతో ఆదివారం ఉదయం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హరిత పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మండల సీనియర్ నాయకులు ఆలకుంట్ల యాదగిరి పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి మాజీ సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి భానోత్ రాజన్న నాయక్ ఏఎంసీ మాజీ డైరెక్టర్ కూతాటి నరసింహులు బీసీ సెల్ మండల అధ్యక్షులు మేకల సంపత్ పార్టీ నాయకులు యెన్నం చంద్రమౌళి శీల తిరుమలేష్ ఇంటి మల్లారెడ్డి దయాకర్ రెడ్డి మేడ రామచందర్ పల్లెర్ల నవీన్ మేడ రాందయాకర్ మేడ విద్యాసాగర్ చింత పరుశరాములు గాదరి శ్రీకాంత్ మేడ బద్రి బీఆర్ఎస్ గ్రామ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన ద్రోహి కేటీఆర్






**గో బ్యాక్ కేటీఆర్**
**మానుకోటలో మెడికల్ కాలేజ్ ఎస్పి ఆఫీస్ కోసం**
**గిరిజనుల భూములు గుంజుకున్నది మీ ప్రభుత్వం కాదా**
**గిరిజన మహిళలను జైలుకు**
**పంపించింది మీ పార్టీ కాదా**
**అప్పుడు ఎక్కడ పడుకున్నావు? ట్విట్టర్ టిల్లు**
**ఏం మొఖం పెట్టుకొని మానుకోటకు వస్తున్నావు**
**బాబు నాయక్ తండ గిరిజనులకు సమాధానం చెప్పాలి**
**ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాలో చిచ్చు పెట్టవద్దు**
**26న లగచర్ల పోదాం బోడ రమేష్ నాయక్**
**లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు**
**మహబూబాబాద్**

మహబూబాబాద్ టౌన్,నవంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య):అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మానుకోటలో 25వ తేదీన కేటీఆర్ చేపట్టబోయే ధర్నాకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ఎస్పీ ఆఫీస్ భూ బాధితులు అయిన బాబు నాయక్ తండ గిరిజనుల సమక్షంలో గిరిజనులకు మద్దతుగా లంబాడి హక్కుల పోరాట సమితి మానుకోట జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ గో బ్యాక్ అంటూ మానుకోటలో ఎందుకు వస్తున్నావు లగచర్ల లో జరిగిన ఘటనకు మానుకోటలో చేపట్టబోయే ధర్నాకు సంబంధం ఏమిటి? మీరు గిరిజన పక్షాన ఉండి ఉంటే గతంలో మీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బాబు నాయక్ తండ గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న వారసత్వ భూములను మెడికల్ కాలేజీ మరియు ఎస్పీ కార్యాలయం కోసం దాదాపుగా వంద ఎకరాల భూమిని గిరిజన ప్రజల నుండి గుంజుకున్నది మీ పార్టీ కాదా అని ప్రశ్నించారు అప్పుడు మీకు గిరిజనులు గుర్తుకు రాలేదా గిరిజన మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి జైలుకు పంపించింది మీరు కాదా అప్పుడు ఎందుకు పరామర్శించడానికి రాలేదు మానుకోట లో ఉన్న మీ ఎమ్మెల్యేలు ఎంపీ మంత్రి గిరిజన భూములను కబ్జా చేసుకుని గిరిజలకు ఇబ్బందులకు గురిచేస్తే అప్పుడు నువ్వు మీ అయ్యా ఏ ఫామ్ హౌస్ లో పడుకున్నారు అని అన్నారు గిరిజనులపై లేని ప్రేమ ఇప్పుడు ఎట్లా గుర్తుకొచ్చింది గిరిజనుల భూములు కోసం గిరిజన వార్డు కౌన్సిలర్ బానోత్ రవి నాయక్ పోరాటం చేస్తుంటే మీ దగ్గరికి వచ్చి కూడా వేడుకుంటే మీరు ఏం చేశారు మీరు హత్య చేపిచ్చింది మీ ప్రభుత్వం కాదా అప్పుడు ఎక్కడ ఉన్నారు మీరందరూ అని ప్రశ్నించారు ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాను రణరంగంగా మార్చోద్దని హెచ్చరించారు మానుకోట జిల్లాకు ఒక చరిత్ర ఉంది మానుకోట రాళ్లు అంటేనే దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది కాబట్టి ఖబర్దార్ కేటీఆర్ నీ మానుకోట పర్యటన మానుకో అని హెచ్చరించారు నీ ప్రభుత్వంలో మానుకోటలో గిరిజన రైతులపై జరిగిన ఘటనలపై రేపు సమాధానం చెప్పాలి బాబు నాయక్ తండా ప్రజలకు మహిళలకు క్షమాపణలు చెప్పాలి మీరు పానుకోట లో వస్తే అయ్యేది లేదు పోయేది లేదు మీరు చేసిన ఘనకార్యాలు మానుకోట గిరిజన ప్రజలు గమనిస్తూనే ఉన్నారు గతంలో కూడా మిమ్ములను ఓడిస్తే కూడా నీకు బుద్ధి రావడం లేదు మీ ఇంట్లో నాలుగు ఉద్యోగాలు ఊడిపోగానే గిరిజన ప్రజలు గుర్తుకొస్తున్నారు అని ఎద్దేవా చేశారు

చలో లగచర్ల 26వ తేదీన లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజలకు మద్దతుగా వారికి న్యాయం జరగడం కోసం కార్యక్రమం చేయడానికి పిలుపునిచ్చారు కేటీఆర్ మీకు ఒకటే సవాల్ విసురుతున్నాం నిజంగా గిరిజనుల పట్ల నీకు ప్రేమ అభిమానం ఉంటే మాతో లగచర్లకు రండి అక్కడ ఉన్న గిరిజన ప్రజలను పరామర్శిద్దాం కానీ ప్రశాంతంగా ఉన్న మానుకోట జిల్లాలో ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెట్టడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ టౌన్ అధ్యక్షుడు హాథిరం నాయక్ జిల్లా యువజన అధ్యక్షుడు సాయి నాయక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్ భూ బాధితులు భూక్య పద్మ భూక్య అమ్మాయి భూక్య అనసూర్య బుజ్జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా పోలేపల్లి శ్రీను





మహబూబాబాద్,నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన న్యాయశాఖ ఉద్యోగుల ఎన్నికలలో జిల్లాకోర్టులో బెంచ్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న పోలేపల్లి శ్రీను తన సమీపప్రత్యర్థి అయిన కల్యాణ్ కుమార్ పై 8 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. పోటీలో ఉన్న మిగితా అభ్యర్థులైన డోలి అనిల్ మరియు వెంకన్నలు పోరాడి అపజయం పొందారు. అదేవిదంగా జనరల్ సెక్రటరీగా కుడితి వెంకటరెడ్డి తన సమీప ప్రత్యర్థి అయిన భూక్య అనితపై 4 ఓట్ల అతిస్వల్ప మెజారిటీతో గెలుపొందారు. మిగిలినహా అన్నస్థానాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వైస్ ప్రెసిడెంట్ 1,2,3 గా స్వరూపారాణి, శివకుమార్, నిరీక్షణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూస శ్రీనివాస్, ట్రెజరర్ గా వీరు నాయక్, జాయింట్ సెక్రెటరీ 1, 2, 3 గా వీరలక్ష్మి, రుచిత,ఝాన్సి లు, స్పోర్ట్స్ సెక్రెటరీ గా స్వాతి ఎన్నికయ్యారు. జిల్లాకోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ అమరేందర్ లు ఎన్నికల సంఘం అధికారులుగా విధులు నిర్వహించారు. గెలుపొందిన అభ్యర్థులందరికీ వీరు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే గెలుపొందిన అభ్యర్థి అయిన పోలేపల్లి శ్రీను తన గెలుపుకుసహకరించిన న్యాయశాఖ ఉద్యోగులందరికి ధన్యవాదాలు తెలిపి, వారికున్న సమస్యలను న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి కమిటకి ఎన్నికైన మిగిలిన సభ్యుల సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## బాల బాలికల వసతి గృహాలను తనిఖీ చేసినమండల ప్రత్యేక అధికారి మరియన్న

### విద్యార్థులకు నాణ్యమైన వసతులనుకల్పించాలి



నెల్లి కుదురు నవంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని బాల బాలికల వసతి గృహాలను తనిఖీ చేసివిద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలనిమండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవనపట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్నా అన్నారు.ఆదివారం మండలకేంద్రం లోని తెలంగాణఆదర్శపాఠశాలబాలికలవసతి గృహం,కస్తూర్బా గాంధీబాలికల వసతి గృహం,షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాల సౌకర్యాలను సంయుక్తంగామండల ప్రత్యేక అధికారి మరియన్న,తహసిల్దార్ కే రాజు,ఎంపీడీవో బాలరాజు వసతి గృహాలలోని మరుగుదొడ్లు,వంటశాల, స్టోర్ రూమ్,చుట్టు పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం మరియన్న మాట్లాడుతూవిద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం నిరంతరంమెరుగైన విద్యనుఅందించాలని,మంచి పరిసరాలను అలవాటు చేయడమే కాకుండా విద్యార్థులకు వేడివేడి ఆహారాన్ని అందేలాచూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులకు క్రమం తప్పకుండావైద్య పరీక్షలుచేయాలని వైద్యాధికారినిసూచించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాలఉపాధ్యాయులులక్ష్మణ్,ప్రిన్సిపాల్ సుమలత,వార్డెన్ అనిత,నరేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ లావా 5జి వాడండి

## మీ పంటను రక్షించండి






మరిపెడ,నవంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):మిరప పంటను ఆశించే పురుగులను పై మూడుత కింది ముడత భారీ నుండి కాపాడడానికి నోవా అగ్రి గ్రూప్ వారి సూపర్ లావా 5జి వాడడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.డోర్నకల్ మండల కేంద్రంలోని గణ్య తండ ఏరియా మేనేజర్ లూనావత్ శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిశీలన క్షేత్రంలోని సూపర్ లావా 5జి వాడిన మిరప తోటను నోవా అగ్రి గ్రూప్ వారి బృందంతో పరిశీలించి తోటి రైతులను వారి యొక్క పనితనాన్ని తెలియపరుస్తూ,మందు చేసే పనితీరును రైతులు గమనించి హర్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బోడ నాగేశ్వరరావు రైతు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితిని బట్టి ఈ మందు వాడడం వల్ల మిరప పంట వేపుగా,గుబురుగా వచ్చిందన్నారు.వ్యవసాయ క్షేత్రానికి పరిశీలనకు వచ్చిన రైతులకు వివరించారు.అనంతరం శ్రీను మాట్లడుతూ సూపర్ లావా 5జి ఈ మందు వాడటం వల్ల కీటకాలు తెల్ల దోమ పచ్చ దోమ పచ్చ పురుగు లద్దె పురుగు తెల్ల నల్లి ఎర్రనల్లి పూర్తిగా నివారించి ఒక్క రోగ నిరోధిక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైన్ ఆఫీసర్ చందు,శంకర్,చక్రధర్,రైతులు తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ ను సన్మానించిన యాదవ సంఘం నాయకులు



దేవరుప్పుల నవంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య):ఇటీవల జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన బనుక శివరాజ్ యాదవ్ ను ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో పాలకుర్తి పట్టణ పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న యాదవ్ ఆధ్వర్యంలో బనుక శివరాజ్ యాదవ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం, మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేసి జనగామ వ్యవసాయ మార్కెట్ కు మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్ నాయకులు చిలువేరు కృష్ణమూర్తి వర్రె వెంకన్న తోటకూరి పాండుకృష్ణ యాదవ్ కత్తుల బిక్షపతి యాదవ్ కత్తుల యాకయ్య బైకాని ఐలేష్ బెల్లి యుగెంధర్ మారబోయిన ప్రకాష్ జక్కుల గంగరాజు యాదవ్ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ నవంబర్ 24 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కత్తుల ఐలయ్య కు 60 వేల రూపాయలు,గుంజేడు గ్రామానికి చెందిన ఈసం సారమ్మ కు 60 వేల రూపాయలు,ఎదుల్లపల్లి గ్రామానికి చెందిన కూస భాగ్యమ్మకు 46.500 రూపాయలు,ఓటాయి గ్రామానికి చెందిన జి లక్ష్మి కి 30 వేల రూపాయలు. కొత్తగూడ గ్రామానికి చెందిన వజ్జ రమేష్ కు 22 వేల రూపాయల చెక్కులను అందజేశారు. కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి. బానోత్ రూప్ సింగ్, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సుంకర బోయిన మొగిలి, వైస్ ఎంపీపీ.కాడబోయిన జంపయ్య, మాజీ సర్పంచ్ లు ఇర్ప రాజేశ్వర్ ,మల్లెల రణధీర్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ. నోముల ప్రశాంత్ యాదవ్, అనంతరావు. ద్యగల చంద్ర మొగిలి. కుమార్ తదితులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పాల్గొనే మహాధర్నాను విజయవంతం చేయాలి







## పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మహబూబాబాద్,నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం సెంటర్ లో జరిగే బిఆర్ఎస్ మహాధర్నా సభా స్థలిని ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్ , తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ, జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షురాలు మాలోత్ కవిత , మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యా నాయక్, పార్టీ నేత లతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో దయాకర్ రావు మాట్లాడుతూ ఇక్కడ మీటింగ్ ని పెట్టుకుంటే వాళ్లకేం నొప్పి అని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల వారీగా బి.ఆర్.ఎస్ ధర్నా కార్యక్రమానికి ఎవరూ వెళ్ళవద్దని ఎట్లా వెళ్తారో చూస్తామని పోలీసులు బెదిరిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందని అన్నారు. ఫార్మా ఇండస్ట్రీ నుంచి కారిడార్ గా యూటర్న్ తీసుకున్నారని, మొత్తం రద్దు చేసేవరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదని, బేషరతుగా వెంటనే జైల్లో ఉన్న గిరిజనులు విడుదల చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, గిరిజనుల భూముల జోలికి వెళ్లవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, అంగోత్ బిందు, సతీష్ రెడ్డి, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలు అవసరమే





## మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతిరావు

కేసముద్రం,నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమేనని మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు అన్నారు. కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహిస్తున్న 68వ,రాష్ట్ర స్థాయిహాఅండర్ 17 బాల బాలికల నెట్ బాల్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి తిరుపతిరావు హాజరై మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు అవసరమేనని,శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే మనం శక్తివంతంగా పనిచేయ గలుగుతామని అన్నారు. విద్యార్థి దశ నుండే శారీరిక శ్రమను అలవర్చు కోవాలని,ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని విద్యార్థులకు డీఎస్పీ తిరుపతిరావు సూచించారు. సమావేశానికి విశిష్ట అతిథిగా హాజరైన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి క్రీడలను మారుమూల గ్రామం కల్వలలో నిర్వహించడం సంతోషదాయకమని, గ్రామస్తులు అందరి సహకారంతో క్రీడలు సవ్యంగా జరిగాయని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని,గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని అన్నారు.కాగా నెట్ బాల్ పోటీలలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం ఖమ్మం,ద్వితీయ స్థానం వరంగల్,తృతీయ స్థానం నల్లగొండ జిల్లాలు గెలుచుకోగా,బాలికల విభాగంలో ప్రథమ స్థానం ఖమ్మం,ద్వితీయ స్థానం నల్లగొండ,వరంగల్ జిల్లాలు గెలుపొందగా విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం డీఎస్పీ తిరుపతిరావు చేతుల మీదుగా ఘాట్కు క్రీడను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి,ఓలం రమేష్,డివైఎస్ఓ జ్యోతి, ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జి.సత్య నారాయణ,విశాల్ సింగ్, కెసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్, పీఎస్ హెచ్ఎం కళ్లెం వీరారెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గంట పుష్పలత, క్రీడల రాష్ట్ర పరిశీలకులు పివి రమణ, కె.కృష్ణమూర్తి, కె.కృష్ణ, గ్రామ పెద్దలు చింతనూరి వెంకన్న, విశ్రాంత మండల నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు చెడుపల్లి ఐలయ్య,పీఈటీ అసోసియేషన్ బాధ్యులు కొమ్ము రాజేందర్,కూరెళ్ళి సతీష్,బండారు వెంకన్న, విజయ్ చందర్,శంకర్, టోర్నమెంట్ సెక్రెటరీ రావుల మురళి, పాఠశాల ఉపాధ్యాయులు రాచ కొండ ఏకాంబరం,తండ సదానందం, సీఆర్పీ ఉదయ్ తోపాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చట్టబద్ధ అనుమతితో విచ్చేస్తున్న నేటి ప్రతిపక్ష పార్టీ నేత కేటీఆర్‌కు స్వాగతం






మహబూబాబాద్ టౌన్,నవంబర్ 24, మేజర్ న్యూస్(సూర్య):ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సారధి రెడ్డి మాట్లాడుతూ సోమవారం మానుకోటకు రానున్న ప్రతిపక్ష పార్టీ నేత కేటీఆర్ చట్టబద్ధ అనుమతితో మానుకోటకు విష్ చేస్తున్నాడని,, గతంలో అధికారంలో ఉన్న నాటి అధికారపక్ష పురపాలక మంత్రి కేటీఆర్ గారు మున్సిపాలిటీకి మీరు ఇచ్చిన చట్టబద్ధ ప్రభుత్వ జీవోలు 34 367 రూపాయలు 52 కోట్ల పై సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు, రేపు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మీరు ఆవిష్కరించిన పైలాన్ డబ్బులు రాక మానుకోట ప్రజలను వెక్కిరిస్తున్నదని అక్కడే మీరు ధర్నా చేయబోతున్నారు కదా దానిని చూసి అయినా మానుకోట ప్రజలకు సమాధానం చెప్పాలని సూటిగా బి అజయ్ సారి రెడ్డి ప్రశ్నించారు, లగచర్ల లో జరిగిన ఘటన పై ఇక్కడ మాట్లాడడానికి వస్తున్నావు, మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగిన ఘటనలు మీరిచ్చిన బూటకపు జీవోలు సమాధానం కూడా చెప్పాలన్నారు మానుకోట ప్రాంతంలో మెడికల్ కాలేజీ కట్టిన సందర్భంగా గిరిజనుల భూములు అక్రమంగా లాక్కొని వారి మీద దాడులు చేయించి అక్రమంగా మహిళలను చూడకుండా జైలుకు పంపించిన రోజు మాట్లాడలేదేమి అన్నారు ఇదే బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఒక దళిత చెందా లింగయ్య దగ్గర అక్రమంగా గుంజుకొని జిల్లా పార్టీ కార్యాలయం నిర్మించలేదా అన్నారు అప్పుడు గిరిజనులు దళితులు మీకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు ఇప్పుడు గిరిజల్లా కోసం దళితుల కోసం మీరు మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉన్నదని అన్నారు, మానుకోట మున్సిపాలిటీకి 52 కోట్లు ఉత్తుత్తి జీవోలు ఇచ్చి వార్డుకు 50 లక్షల రూపాయలు వస్తాయని మానుకోట మున్సిపాలిటీకి 50 కోట్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలందరూ కి ఏమి సమాధానం చెప్తారు అని ప్రజలు వేచి చూస్తున్నారని అన్నారు, గత బిఆర్ఎస్ హయాంలో వేలాదిమంది మానుకోటలో గిరిజనుల భూములు దళితుల భూములు బీసీల భూములు మైనార్టీల భూములు నాటి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అక్రమంగా లాక్కున్నారని అప్పుడు మీరు ఏం చేశారని అడిగారు కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్న స్పందించని మీరు ఇప్పుడు గిరిజన దళిత బీసీల గురించి మాట్లాడడం అంటే విడ్డూరంగా ఉందని అన్నారు ముఖ్యంగా 10 ఏళ్ల మీ హయాంలో మానుకోట మున్సిపాలిటీకి ఒరిగిందేమీ లేదు అని అన్నారు కానీ మీరు మీ తండ్రి వస్తున్నారని మానుకోటకు ఎన్నో కోట్ల నిధులు ఇస్తారని మానుకోట మున్సిపాలిటీ ప్రజలు కట్టిన పన్నుల జనరల్ ఫండ్ డబ్బులు ఒక కోటి 50 లక్షలు మీ రాక కోసం మీరు ఆవిష్కరించిన పైలాన్ కు ఖర్చు అయినాయి అన్నారు వాటికి కూడా మీరు సమాధానం చెప్పాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు ఈ సమావేశంలో పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ మాలోతు రవీందర్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిస్ పరీక్షలు



తొర్రూరు నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో లో గల యతి రాజారావు పార్కులో అధ్యక్షులు లయన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతము సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధులలో షుగర్ వ్యాధి ఒకటి. దీనిని అధిగమించడానికి వ్యాయామము, ప్రతిరోజు ఉదయం నడక, దైవచింతన, ఒత్తిడిని తగ్గించుకోవడం చేసినట్లయితే షుగర్ వ్యాధి నుండి బయటపడవచ్చు అని, దీనిని నెగ్లెక్ట్ చేయకూడదని. షుగర్ లెవెల్స్ ఎక్కువగా ఉన్నవారిని ప్రత్యేక మైన వైద్యులను కలవాల్సిందిగా సూచించారు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం తమకు తోచిన విధంగా సమాజానికి సేవ చేయడమే లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ లక్ష్యం అని దానికనుగుణంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ సేవ చేస్తున్నదన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ రమేష్, కోశాధికారి లయన్ శంకర్ లయన్ రవీందర్ రెడ్డి జలీల్ మొదలగు వారు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా చిలకమారి రాజేంద్రప్రసాద్



మొగుళ్ల పల్లి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేస్తానని మండల కేంద్రానికి చెందిన చిలకమారి రాజేంద్రప్రసాద్ అన్నారు.ఆదివారం అయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే యువ నాయకత్వం రావాలన్నారు. యువకులంతా ఏకమై తనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీసీ బిడ్డగా ఎన్నికల్లో గెలిస్తే మాడ్రన్ మొగళ్ల పల్లిగా మారుస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో నా మిత్రులు గ్రౌండ్ వర్క్ చేస్తున్నారని, అవకాశం వస్తే కచ్చింతంగా గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

## రిక్రూట్మెంట్ జరిగే అన్యాయాన్ని ఎదుర్కోవడమే మన లక్ష్యం-వైస్ ప్రెసిడెంట్ కోటగిరి కిరణ్



నెల్లి కుదురునవంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) బీఈడీ అభ్యర్థులకు స్కూల్ అసిస్టెంట్ రిక్రూట్మెంట్ జరిగే అన్యాయాన్ని ఎదుర్కోవడమే మన లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం వైస్ ప్రెసిడెంట్ కోటగిరి కిరణ్ అన్నారు. ఆదివారంమండల కేంద్రంలో విలేకరులతో కిరణ్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు బీఈడీవారికి ఎస్ జి టి అవకాశం తొలగించినదృష్ట్యా, గత ప్రభుత్వాలనుండి అమలు చేస్తున్న ఎస్జీటీ వారికి ఇచ్చే డెబ్బై శాతం ప్రమోషన్స్ కోటాను తగ్గించి,స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 100%డైరెక్టర్ రిక్రూట్మెంట్ తోవీడి వరకు కేటాయించాలన్న విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడమే మన లక్ష్యంఅని అన్నారు.ముఖ్యమంత్రి వద్దకు మనం వెళ్లలేని పరిస్థితి మన సమస్యను తీసుకెళ్లలేని పరిస్థితి కావున నవంబర్ 26న,చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందనిఈ కార్యక్రమానికి 20 మంది ప్రముఖులు,విద్యావేత్తలు, న్యాయ వాదులు పాల్గొంటున్నారని, బీఈడీ అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలనిఅన్నారు.సమావేశానికి రావాలను కున్నవారు9666909648,9515744054 సంప్రదించాలని అన్నారు.

## జిల్లా యూనియన్ మెసెంజర్ల కమిటీ ఎన్నిక మెసెంజర్ ల జిల్లా అధ్యక్షులుగా రత్నపురం యాకయ్య ఏకగ్రీవం



నెల్లికుదురునవంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్రమండల విద్యా వనరుల కేంద్రం మెసెంజర్ ల జిల్లా కమిటీనితెలంగాణ రాష్ట్ర ఎంఆర్సి మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతుబిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం నియమించారు.అనంతరం బిక్షపతి మాట్లాడుతూజిల్లా అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన రత్నపురం యాకయ్య,మండల ప్రధాన కార్యదర్శిగాబోడ రమేష్,బయ్యారం మండలం ఉపాధ్యక్షులుగాఏ రమేష్,కొత్తగూడెం మండల సహాయ కార్యదర్శిగాపి దర్గయ్య,కోశాధికారిగా సైదులు,నరసింహుల పేట గౌరవ అధ్యక్షురాలుగా ధరం సోల్ పార్వతి బాయ్ నియమించడం జరిగిందని అన్నారు.నెలవారి వేతనం ఒకటవ తారీఖునఅందజేయాలని,మండలంలో ఏ ఒక్క మెసెంజర్లను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**తొర్రూర్ నవంబరు 24 మేజర్ న్యూస్ (సూర్య)** హైదరాబాద్ షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య మేనకోడలు వివాహ మహోత్సవ వేడుకకు స్పీకర్ గడ్డం ప్రసాద్ గారితో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్వినిరెడ్డి

# నేటి వరంగల్ లో పత్తి రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

### తెలంగాణ పత్తి రైతు సంఘం రాష్ట్ర బాధ్యులు - మూడ్ శోభన్



గీసుగొండ నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) విత్తనం నుంచి మార్కెట్ కు వచ్చే వరకు రైతులు దోపిడీకి గురవుతున్నారని,దీనిపై సమగ్రంగా చర్చించేందుకు నేడు వరంగల్ పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో పత్తి రైతు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పత్తి రైతు సంఘం రాష్ట్ర బాధ్యులు మూడ్ శోభన్ ఒక ప్రకటనలో అన్నారు.మూడ్ శోభన్ మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి సాగు తగ్గిందని,వర్షాభావ పరిస్థితుల్లో వేసిన విత్తనాలు మొలకెత్తలేదన్నారు.తిరిగి రెండోసారి ఎకరానికి రూ. 5వేలు పెట్టుబడి పెట్టి విత్తనాలు వేశారన్నారు.ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పడిన వర్షాలకు పంట కాత, పూత దెబ్బతిని దిగుబడి బాగా తగ్గిందన్నారు. పత్తి క్వింటాల్ కు రూ.7,521 కనీస మద్దతు ధరను అమలు చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల బోనస్ హామి పత్తి క్వింటాల్ రూ.475 చెల్లించాలని.తేమ శాతం పేరుతో పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని,వానాకాలం, యాసంగి పంటలకు రైతు భరోసా అమలుచేయ్యాలని,పెండింగ్లో ఉన్న రూ.2 లక్షల రైతు రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యలన్నింటిపై చర్చించేందుకు రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు అధిక సంఖ్యలో పత్తి రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# నేడు మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం



**- పార్టీని అంటిపెట్టుకున్న వారికి సముచిత స్థానం**

**- కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు లో కీలకపాత్ర పోషించిన తౌటం రవీందర్**

**- ప్రమాణ స్వీకారానికి రానున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

కమలాపూర్ నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య :కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తౌటం రవీందర్ సతీమణి తౌటం ఝాన్సీ రాణి ని నియమించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ పార్టీని వీడకుండా గత 38 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ అధికారంలో లేని సమయంలోనూ పార్టీని వీడకుండా కాంగ్రెస్ ఉనికిని కాపాడుతూ పార్టీని ముందుకు నడిపించిన తౌటం రవీందర్ కు ఈ అవకాశం దక్కడం సముచితమనే పార్టీ శ్రేణులు అంటున్నారు. ఒకప్పటి కమలాపూర్ నియోజకవర్గం ప్రస్తుత హుజురాబాద్ నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా విజయం సాధించలేదు. దాంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ దాదాపుగా కనుమరుగైపోయే పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన తౌటం రవీందర్ 1987 లో పార్టీలో చేరి క్రమక్రమంగా మండలంలో కీలక నేతగా ఎదిగారు. యువకుడైన రవీందర్ అప్పటి కాంగ్రెస్ నాయకులైన ఏవి శరత్ కుమార్, పల్లె అంజిరెడ్డి, పింగిలి పురుషోత్తం రెడ్డి, కోనూరు ప్రభాకర్ గౌడ్ లతో కలిసి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడారు. ఈ నేపథ్యంలో అప్పుడు ఎమ్మెల్యేగా, మంత్రిగా 20 ఏళ్లు పనిచేసిన ముద్దసాని దామోదర్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించి వేధింపులకు గురిచేసిన కూడా వెనుకడుగు వేయకుండా కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్ళకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. అంతేకాకుండా రవీందర్ స్వగ్రామమైన కమలాపూర్ కి చెందిన ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా, మంత్రిగా మరో 20 సంవత్సరాలు అధికారంలో ఉన్నా కూడా పార్టీని వీడకుండా మరో పార్టీ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. గత ఉప ఎన్నికలలో కాంగ్రెస్, బిజెపిల నుండి ఎందరో నాయకులు బిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగి పార్టీ మారినప్పటికీ రవీందర్ మాత్రం ఎంత ఒత్తిడి వచ్చిన పార్టీ నీ మాత్రం వీడలేదు.

**మార్కెట్ యార్డ్ ఏర్పాటులో కీలక పాత్ర**

కమలాపూర్ లో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటులో కూడా తౌటం రవీందర్ ది కీలక పాత్ర పోషించారు అని చెప్పవచ్చు. తెలంగాణలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయిన జమ్మికుంట మార్కెట్ చైర్మన్ గా తుమ్మేటి సమ్మిరెడ్డి ఉన్న సమయంలో కమలాపూర్ చుట్టుపక్కల గ్రామాల రైతుల ఇబ్బందిని సమ్మిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మార్కెటు యార్డు ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేశారు. మార్కెట్ యార్డుకు భూ సమస్య లేకుండా రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ భూమిని కేవలం నెల రోజులలోనే కేటాయింపు చేశారు. అనంతరం కొద్ది కాలంలోనే పూర్తిస్థాయి వ్యవసాయ మార్కెట్ కమలాపూర్ లో ఏర్పడింది. మార్కెట్ యార్డ్ ను మరింత విస్తృతపరచి అభివృద్ధిలో ముందు నడిపించి రైతులకు మరింత సౌకర్యం కలిగేలా చూడాలని ఇక్కడి రైతులు ఆశిస్తున్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను కొనసాగించాలి



### వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య:**ప్రజాస్వామిక, వామపక్ష, లౌకిక వాదుల ప్రజా సంఘాల ఐక్య వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం లో ఘంటా రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది . డాక్టర్ ఎం. వెంగల్ రెడ్డి కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించగాముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే పాలకులే ప్రొఫెసర్ సాయిబాబాను హత్య జేశారని , సాయిబాబా ఆశయాలను కొనసాగించినప్పుడే ఆయనకు అర్పించే నిజమైన నివాలని అన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన వీక్షణం ఎడిటర్ ఎన్ . వేణుగోపాల్ మాట్లాడుతూ సాయిబాబా జీవితమే పోరాట సందేశమని , అయన ఎప్పుడు విప్లవోద్యమ పక్షాన ఉండి పోరాటం జేసాడని , రేజర్వేషన్ల ఉద్యమంలో బహుజనల పక్షాన ఉండి చురుకుగా పాల్గొన్నాడని, ఖైదీల హక్కులకోసం పోరాటం జేసిన యోధుడు సాయిబాబా అని అన్నారు. నడువ లేని సాయిబాబా సమాజానికి నడక నేర్పాడని అన్నారు . రాజ్యం స్వభావం హింస అని మార్క్స్ అన్న మాట సాయిబాబా విషయంలో రుజువైందని వేణుగోపాల్ అన్నారు. ప్రొఫెసర్ కాత్యాయిని మాట్లాడుతూ 'పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది' అనిన కాళోజి మాటలు ప్రొఫెసర్ సాయిబాబాకు అక్షరాలా వర్తిస్తుందని అన్నారు. నిర్బంధం లో ఉండి స్వేచ్ఛను కలగన్నవాడు సాయిబాబా అని, ఆయన ఉద్యమ జీవితంలోనే అనేకమందిని కుడ గట్టాడని అన్నారు.సాయిబాబా కూతురు మంజీరా మాట్లాడుతూ నాన్న నాకు ఎప్పుడు ఉత్తరం రాసినా నాకు ధైర్యాన్ని ఇచ్చే వాడని, నేను నాన్నను కోల్పోలేదు అయన ఆలోచనలు నాలో ఉన్నాయి, మీలో ఉన్నాయని, రేపటి కోసం మనం పోరాటం చేయాలని మరో ప్రపంచం చూడాలని నాన్న కలగన్నారని తెలిపారు.సామాజిక విశ్లేషకులు రవి చందర్ మాట్లాడుతూ సాయిబాబా బాల్యాన్ని , విద్యాభ్యాసాన్ని , ఉద్యమ జీవితాన్ని వివరిస్తూ సాయిబాబా అనేక సంఘాలు ఏర్పరచారని, కాళ్ళు లేకున్నా భారత దేశమేకాదు ప్రపంచాన్నే తిరిగాడన్నారు. భూమి సంధ్య, జి.డి సారయ్య , రామంచ భారత్ పాడిన పాటలు సభికులను ఆకట్టుకున్నాయి. సాయిబాబా పై కవి శోభా రమేష్ రాసిన డాక్యుమెంటరీ పాటను సాయిబాబా కూతురు మంజీరా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి, బోట్ల చక్రపాణి,సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు నున్న అప్పారావు, అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, లాల్ నీల్ మైత్రి వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ మార్క శంకర్ నారాయణ, భారత్ బచావో హనుమకొండ జిల్లా చైర్మన్ సిద్దోజు రామబ్రహ్మం, రమేష్ చంద్ర , శాంతి సంఘం నాయకులు రాణా సిద్దికీ, సమూహ మెట్టు రవీందర్, డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డి, పౌరహక్కుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చంద్ర, రైల్వే కార్మిక సంఘం నాయకులు యాదవ రెడ్డి, బిల్లా మహేందర్ తదితరులు ప్రసంగించారు.ఈ సభలో రాజ్ మహమ్మద్, గంగాధర్ , దొమ్మాటి ప్రవీణ్ కుమార్, నన్నపురాజు రవీందర్, ఓం బ్రహ్మం , అలీం, కోడేం కుమారస్వామి, శంకర్ లింగం శ్రీమన్నారాయణ, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర మహాసభలు

### ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్





హనుమకొండ ప్రతినిధి , నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య:హనుమ కొండలో నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో జరుగనున్న భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) తెలంగాణ రాష్ట్ర ద్వితీయ మహాసభ లను జయప్రదం చేయాలని ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ కోరారు. ఆదివారం ఐఏఎల్ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం ఆహ్వాన సంఘం చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్ అధ్యక్షతన నక్కల గుట్టలోని హరిత హోటల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ 1983 వ సంవత్సరంలో భారతదేశం గర్వించతగిన న్యాయమూర్తులు విఆర్ కృష్ణ అయ్యర్, జస్టిస్ పిఎస్ భగవతి, డిఏ దేశాయ్, జస్టిస్ సిఓ చిన్నపరెడ్డి, జస్టిస్ వెంకట రామ నరసయ్య, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు కేకే వేణుగోపాల్, పి శివశంకర్, పి పి రావు, జితేందర్ శర్మ, హరి స్వరూప్ లాంటి యోధాను యోధులు ఈ దేశ రాజ్యాంగ మౌలిక లక్ష్యాల అమలు కోసం, న్యాయవ్యవస్థలో న్యాయవాదులు, లా విద్యార్థుల యొక్క మంచి భవిష్యత్తు సామాజిక న్యాయ లక్ష్యాలు వంటి కర్తవ్యాలతో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ను స్థాపించారని అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు, హత్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, న్యాయవాదులకు తగిన రక్షణ చట్టాలు లేవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకొని రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు చట్టాల, హక్కుల అమలుకై నిరంతరం కృషి చేస్తూ దేశ సామాజిక పురోగతికి దోహదపడు తున్న న్యాయవాదుల జీవితాలకు ఎలాంటి గ్యారంటీ లేదని, నిధుల కేటాయింపులు లేవని, ఏమైనా నామమాత్రంగా కొన్ని చర్యలు ఉన్నప్పటికీ జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, హౌసింగ్ స్కీమ్, వృద్ధాప్యంలో ప్రవేశించిన సీనియర్ న్యాయవాదులకు సమగ్ర ఆరోగ్య పథకం, సంక్షేమ నిధి పెంపు వంటి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలన్నారు. గ్రాడ్యుయేట్స్ టీచర్స్ కు ఉన్న మాదిరిగా శాసనమండలిలో న్యాయవాదులకు ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలి ఎస్సీ,ఎస్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన జూనియర్ న్యాయవాదులు అందరికీ లైబ్రరీ, కంప్యూటర్ కోసం ఆర్థిక సహకారం అందించాలన్నారు. సెక్షన్ 35 భారతీయ నాగరిక సురక్ష సన్నిహిత 41 ఏ సి ఆర్ పి సి సవరణ ద్వారా ప్రజలకు మేలు జరగకపోగా మరింత నష్టం వాటిలిచున్నదని, కావున దీనిపై పార్లమెంటు పునః సమీక్ష చేయవలసిన అవసరం ఉన్నదని, ఇలాంటి సమస్యలపై ఈ మహాసభల్లో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మహాసభల ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి భీమనాదం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ప్రేమ్ సాగర్ రావు, వలస సుధీర్, బిళ్ళ ప్రభాకర్, ట్రెజరర్ గంజి గణేష్, సహాయ కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రి, ప్రచార కమిటీ కోఆర్డినేటర్స్ కొత్తపల్లి చిరంజీవి, మెరుగు సుభాష్, కమిటీ సభ్యులు సత్యనారాయణ, దిలీప్, భాను కార్తీక్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి



### -ప్రభుత్వం ఇచ్చిన జీవోలను అమలు చేయాలి

### -ఏఐటియుసి డిమాండ్

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) హనుమకొండ జిల్లా ప్రథమ మహాసభలు నవంబర్ 23, 24 తేదీలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి అధ్యక్షతన జరిగాయి. బాలసముద్రం లోని ఏఐటియూసి కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. ఏసురత్నం, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి మహాసభ ను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాదు తర్వాత రెండోవ స్థానంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉందని కార్మికులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతనాలు పెంచలేదని కాంగ్రెస్ ప్రభుత్వమైన కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000/లు అమలు చేసేవరకు కార్మిక సంఘాలు పోరాటాలు చేస్తాయని వెల్లడించారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ. ఎంఎస్ నెంబర్ 60 తేదీ:11/6/2021 రోజు విడుదల చేయడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వివిధ కేటగిరీల వారీగా కార్మికులకు పైన పేర్కొన్న జీ.ఓ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొన్ని మున్సిపాలిటీలలో రెండు పూటల పని విధానాన్ని నిర్వహిస్తున్నాయని అట్టి విధానాన్ని రద్దు చేయాలని కోరారు. 60 సంవత్సరాలు పైబడిన కార్మికునికి 5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదం లో మరణించిన కార్మిక కుటుంబానికి ₹.25 లక్షలు ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, జిల్లాలో ఈఎస్ఐ సదుపాయం లేక కార్మికులకు వైద్యం అందడంలేదని అన్నారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులకు ఐడెంటి కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నికలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు గా వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి ఏల్పుల ధర్మరాజు, ఉపాధ్యక్షులుగా డి ధయాకర్, యస్,కె. షమీమ్ ,ఘంటసాల, సదానందం,సహయకార్యదర్శులు ఐ మల్లయ్య, వెంకటయ్య, కోశాధికారి, ఏ .ఎల్ల స్వామి,కమిటీ సభ్యులు టి.విజయ్ యాదవ్, తిరుపతి, బొక్కల రజిత,కొలిపాక యాదమ్మ, మస్కుల కోర్ నేల్, మట్టెడ ప్రభ,కొడకండ్ల లక్ష్మి, ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి , సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్ , ఏఐటియుసి, జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్, ఐ.ఎన్టీ.యూ.సీ. జిల్లా అధ్యక్షులు పాశం రవి యాదవ్, జే.ఏ.సీ అధ్యక్షులు బొట్ల రమేష్, రాజారపు భాస్కర్, టిఎమ్ఆర్పిఎస్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు, మున్యం రఘు, రఘుపతి, మూర్తి రాజు, మున్సిపల్ ప్రైవేట్ ఉద్యోగ,సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

## కుక్కమూడి సురేష్ దశ దిశ కర్మలకు హాజరైన సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



### సురేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

### సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు కుక్కమూడి సురేష్ ఇటీవలే కొంతమంది వ్యక్తుల వల్ల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న తెలిసి ఈ రోజు కుక్కమూడి సురేష్ దశ దిశ కర్మలకు సింగిల్ విండో డైరెక్టర్ తెల్లం బిక్షం ఆధ్వర్యంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహకారంతో క్వింటా రైస్ బ్యాగ్స్ అందించడం జరిగింది. అంతే కాకుండా వారి దిశ దశ కర్మలకు హాజరై సురేష్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ తెల్లం బిక్షం, వేల్పుల శ్రీనివాస్, ఏనుగుల రాకేష్, కుక్కమూడి జనార్ధన్, కుక్కమూడి బాబు,కుక్కమూడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి మహాధర్నాకి పార్టీ శ్రేణులు, గిరిజన లంబాడీలు తరలిరావాలన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



పెద్ద వంగర నవంబర్ 24సూర్య మేజర్ న్యూస్ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూరేవంత్ నువ్వు అబద్ధాలు.. మోసపు మాటలతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రివి అబద్దాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఇంకా అబద్ధాలతోనే కాలం గడుపుతున్నారు.లగచర్ల లో జరిగిన ఘటనపై మాట మార్చిన రేవంత్ సర్కార్తన సొంత నియోజకవర్గ లగచర్ల రైతుల భూములు ఆక్రమించుకునే ప్రయత్నం చేసిన రేవంత్ సర్కారికి అక్కడి రైతులు గట్టిగానే సమాధానం చెప్పడంతో వారికి అండగా కేటీఆర్ చేపట్టిన మహా ధర్నాకి భయపడి మాట మార్చిన రేవంత్ రెడ్డి అక్కడ ఏర్పడేది ఫార్మాసిటీ కాదు ఇండస్ట్రియల్ కారిడార్ అనే మాట మార్చిన రేవంత్ రెడ్డి ప్రజలను ఇప్పటికీ అబద్దాలతోనే మోసం చేస్తున్నాడుకనీసం ఇప్పటికైనా ఆ ప్రజలకు ఇంత ఇబ్బంది జరుగుతుంటే ఒక్కసారైనా వాళ్ళని కలిసారా వాళ్లతో మాట్లాడారా ఇప్పటికీ కూడా ఆ భూములపై కన్నేసి మాట మార్చరే కానీ రైతులకు ఇబ్బంది అయితే ఆ భూములను తీసుకోము అని ఒక్క మాట అయినా మాట్లాడారా? అక్రమంగా రైతులపై మా నాయకుల పై పెట్టిన కేసులు ఎత్తేసి వారికి మా పోరాటం ఆగదు.ఈ ప్రభుత్వం వచ్చాక రైతులపై గిరిజన లంబాడీలపై జరుగుతున్న దాడులు ఎక్కువయ్యాయి.కెసిఆర్ ని బయటకు రావాలి రావాలి అంటున్నావు కనీసం కేటీఆర్ హరీష్ రావు తిరిగితేనే నువ్వు తట్టుకోలేకపోతున్నావు. ˊనీసం కేటీఆర్ మహాధర్నా అని ప్రకటిస్తేనే దానికి భయపడి పర్మిషన్లు రాకుండా చేసి మమ్మల్ని ఏదో భయపెట్టాలి అనుకుంటున్నావు మాకు ఈ పోరాటాలకు ఏం కొత్త కాదు ఖబర్దార్ ఇకనైనా నీ తీరు మార్చుకో మార్పు మార్పు అంటున్నావు గా ముందు నీలో మార్పు తెచ్చుకో ప్రజలకు ఏదైనా బాగుపడే పని చెయ్ ప్రజా పాలన అంటివి ప్రజలను గాలికి వదిలేసి నువ్వు మాత్రం గాలి మోటర్ లో ఎక్కి ఢిల్లీలో చక్కర్లు కొట్టబడితివి

# మీరు ఇచ్చిన పట్టాలకే విలువ లేదా దేవునూర్ పట్టేదారుల ప్రశ్న

**రైస్ అసోసియేషన్ అధ్యక్షులు మేచినేని కుటుంబానికి ఎలా పట్టాలిస్తారు**


**అయ్యా ప్రభుత్వం ఇచ్చిన భూమి కి రైతుబంధు ఎలా పడుతుంది**

**మిగులు భూమి ఉంటే మీకు ఇస్తా కడియం శ్రీహరి హామీ**

ధర్మసాగర్ నవంబర్ 24 (మేజర్ న్యూస్)బీ 1996లో మీరు తెలుగుదేశం పార్టీలో మంత్రిగా ఉన్న సమయంలోనే స్వయంగా మీ చేతుల మీదుగా పట్టాలు అందుకున్నామని ఆ పట్టాలకు విలువ లేకుండా నేడు మమ్మల్ని ఫారెస్ట్ వారు ఇబ్బందులు గురి చేస్తున్నారని దేవునూర్ పట్టే దారులు కడియం శ్రీహరికి మొరపెట్టుకున్నారు. 531 సర్వే నెంబర్లు దాదాపుగా 80 ఎకరాల దేవునూర్ గ్రామస్తులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 20 మందికి, తెలుగుదేశం ప్రభుత్వం 20 మందికి పట్టాలు ఇచ్చారని వాటిని నేడున్న పార్టీలు గుర్తించకపోవడంతో పేదలకు న్యాయం ఎలా జరుగుతుందని అంటున్నారు. రైస్ మిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుల కుటుంబ సభ్యుల పేరున నాలుగెకరాల పట్టాయిగూడెం వెనుక మతల వెంటనే గ్రామస్తుల 531 సర్వే నెంబర్లు పట్టాలు పొందిన శ్యామల లక్ష్మి సాయిలు మల్లయ్య రాజేంద్రన్ లింగయ్య ఉప్పలయ్య మల్లయ్య వీరేశం మొగిలి సుధాకర్ మేచినేని సంపత్ రావు, ఆగయ్య మేచినేని సుజాత, రవీందర్, ఉమా, వెంకటయ్య, వీరయ్య చినరాజయ్య, నరసయ్య ల పేరుపై రెండు ఎకరాలు చొప్పున పట్టాలున్నాయి. దీంతోపాటుగా 536 సర్వే నెంబర్లు కోమల , శ్రీ పెరంబుదురు ఉమా, జ్యోతి, లక్ష్మి ,చిత్తారి మనెమ్మ, లింగయ్య ,బిక్షపతి, జార్జి సుభాన్, బి యాకుబ్బి తదితరులకు మరో 20 మందికి పట్టాలు ఉన్నట్లుగా గ్రామస్తులు తెలుపుతున్నారు.కడియం శ్రీహరికి మొరపెట్టుకుంటే మా మొర ఆలకించడం లేదని తాను స్వయంగా మాకు పట్టాలు ఇచ్చినప్పటికీ ధరణిలో ఉండి తెలంగాణ పాస్బుక్ ఉంటేనే మాట్లాడుతా అనటం చాలా బాధాకరంగా అనిపించిందని కడియం శ్రీహరి ని కలిసినవారు అంటున్నారు. రైతుబంధు పడే వారు మాత్రమే నా దగ్గర ఉండాలని మిగతా వారంతా సర్వే అయిపోయిన పిదప కలుసుకుందామని కడియం శ్రీహరి అన్నట్లు గ్రామస్తులు అంటున్నారు.



జాయింట్ సర్వే ద్వారా నిర్వహించిన 531 536 సర్వే నెంబర్లు నీటి వరకు సర్వే జరగలేదని అయితే ఈ సర్వేలో మాకున్న భూములకు ఒక చోట వారు చేసే సర్వే మనకు చోట ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మేము గతంలో నుండి వ్యవసాయం చేసిన మా భూములు మాకు ఇవ్వాల్సిందిగా వారు కడియం శ్రీహరికి మొరపెట్టుకున్నారు. అయితే కడియం శ్రీహరి మాత్రం మాట ఇవ్వలేను మీరు మరొక మారు కలెక్టర్ ను కలవాల్సిందిగా కోరడంతో వారంతా తిరిగి వచ్చినట్లు చెబుతున్నారు. లబ్ధిదారులుగా గతంలో రెండు ఎకరాలు చొప్పున పట్టాలను వారంతా మా రక్తాన్ని నీళ్లు చేసుకుని గుట్టల సైతం తొలగించి సాగు చేసుకుని విద్యుత్ సహకారంతో మేము పంటలు వేసుకున్నామని మేము వేసుకున్న పంటల భూములు మాకు రాకుండా వేరే ఎవరికో దారా దత్తం చేస్తామంటే ఊరుకోమని వారు హెచ్చరిస్తున్నారు. నేడు దేవనూరు గుట్టలు టిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా అయిపోయాయని మేమంతా కడియం శ్రీహరి వెంటే ఉన్నప్పటికీ మా మాట వినడం లేదని అంటున్నారు. అయ్యా తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య మాకు న్యాయం చేయవయ్యా అని వెళ్లే పరిస్థితిలో కూడా మేము లేవని మేము మొదటి నుండి కడియం శ్రీహరి తోటే ఉన్నామని అంటున్నారు. తేనేతుట్టపై రాయి వేసిన చందంగా సర్వే మొదలైనప్పటి నుండి నేటి వరకు నాయకులు ఎవరు ఈ ప్రాంతానికి రావడం లేదని వాపోతున్నారు. అయితే ఈ సర్వేలు పేదలకు న్యాయం చేసే విధంగా ఉండాలంటే జిల్లా కలెక్టర్ జిల్లా ఫారెస్ట్ అధికారులు వస్తే తప్ప ఈ నాయకులపై మాకు నమ్మకం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవనూరు, ముప్పారం గ్రామంలో విస్తరించి ఉన్న 3950 ఎకరాల గుట్టలను మేమే రక్షిస్తున్నామని ఫారెస్ట్ వాలంటుండగా మా పాత్ర ఏమీ లేదని రెవెన్యూ వారు


260459
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
భూమి యాజమాన్యపు హక్కు పత్రము
3. భూములు ఉన్న గ్రామం పేరు : దేవునూరు
4. రెవిన్యూ మండలం : ధర్మసాగరం
5. రెవిన్యూ డివిజను : వరంగల్
6. జిల్లా : వరంగల్

అంటున్నట్లుగా చెబుతున్నారు. ఫారెస్ట్ వర్సెస్ రెవెన్యూ సమస్యగా ఈ ప్రాంతం నెలకొందని ఆ సమస్యను కాస్త రాజయ్య వర్సెస్ కడియం శ్రీహరిగా మార్చిన రాజయ్య నేటికి ఈ భూముల విషయమై మరో మారు మాట్లాడటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాజయ్యైన కడియం శ్రీహరి అయిన మీరు మా ఓట్లతోనే కదా గెలిచింది సామాన్యులకు న్యాయం చేసే పరిస్థితిలో మీరు ఇరువురు లేకుంటే మేము ఎక్కడికి వెళ్లాలని ప్రాధేయపడుతున్నారు. ఎవరో ఒకరు కల్పించుకొని గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో తీసుకున్న 20 మంది తర్వాత టిడిపి హయాంలో తీసుకున్న మరో 20 మంది రైతులు మొత్తం 80 ఎకరాలపై ఆందోళన చెందుతున్నారు. 20 ఎకరాలు పొందిన వారిలో అంతా ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉండడంతో ఈ సమస్య ఎవరు పట్టించుకోకుండా ఉందని గుసగుసలాడుతున్నారు. అదే రెడ్డి వర్గీలో వెలమ వర్గీలో అయితే ఈ సమస్యను ఎవరో ఒకరు పరిష్కరించే వారిని మేమంతా ఎస్సీ ఎస్టీలను కావడంతోనే మా సమస్యను పరిష్కా%ా